




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

బుధవారం | 31 డిసెంబర్ 2025

పేజీలు 8




## నేటి దినపత్రిక సూర్య 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**-పాత్రికేయులు సమాజానికి అద్దం - కడప డీఎస్పీ ఏ.వెంకటేశ్వర్లు**

**సిద్ధవటం మేజర్ న్యూస్:** ప్రముఖ తెలుగు దినపత్రిక 'నేటి దినపత్రిక సూర్య' 2026 సంవత్సరానికి సంబంధించిన నూతన క్యాలెండర్‌ను కడప జిల్లా డెప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఏ.వెంకటేశ్వర్లు మంగళవారం డీఎస్పీ కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మాట్లాడిన డీఎస్పీ ఏ.వెంకటేశ్వర్లు, ' నేటి దినపత్రిక సూర్య' దినపత్రిక తెలుగు పాఠకులకు దశాబ్దాలుగా నమ్మకమైన సమాచార మాధ్యమంగా నిలిచిందని కొనియాడారు. నిజాయితీతో, నిబ్బరంగా సమాజంలో జరుగుతున్న మంచి చెడులను పాఠకులకు అందిస్తూ, ప్రజలకు అద్దంగా నిలుస్తున్న 'నేటి దినపత్రిక సూర్య' వంటి పత్రికలు సమాజంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు."పాత్రికేయులు సమాజానికి అద్దం లాంటివారు వారు రాసే ప్రతి వార్త సమాజంలో మార్పుకు దోహదప డుతుంది. నేర నియంత్రణలో కూడా నిర్భీకమైన పత్రికల సహకారం అమూల్యం. 'నేటి దినపత్రిక సూర్య' దినపత్రిక ఎల్లవేళలా సత్యాన్ని, న్యాయాన్ని బలపరుస్తూ పాఠకుల మనసుల్లో చిరస్థాయిగా నిలిచింది. 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ ద్వారా మరింత మంది పాఠకులకు చేరువ కావాలని ఆకాంక్షిస్తున్నాను" అని డీఎస్పీ ఏ.వెంకటేశ్వర్లు తెలిపారు.' నేటి దినపత్రిక సూర్య' దినపత్రిక 2026 క్యాలెండర్‌ను డీఎస్పీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ కార్యాలయ సిబ్బంది, 'నేటి దినపత్రిక సూర్య' ప్రతినిధులు ఎం నగేష్ నాయుడు, మామిడి ఎల్లారెడ్డి, వెంకట్ నాయుడు, పాల్గొన్నారు.



# రాజంపేట అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

-ప్రజాభిప్రాయం మేరకే రాజంపేట కడప జిల్లాలో చేరిక

-రాజంపేట మొదటి ప్రాధాన్యత జిల్లా కేంద్రమే....

-పరిస్థితులకు అనుగుణంగా వ్యవహరించక తప్పదు....

-అన్ని పరిస్థితులు అధ్యయనం చేశాకే రాజంపేటను కడపలో కలిపాం

-ప్రజాభీష్టం మేరకే నిర్ణయాలు..

-కడప జిల్లాలో రాజంపేట నియోజకవర్గం కీలకంగా మారబోతోంది

-రాజంపేట అభివృద్ధి పైనే ప్రధాన దృష్టి.....

-భవిష్యత్తు తరాల కోసం పనిచేద్దాం.. -అభివృద్ధిపై దృష్టి సారిద్దాం..

-రాజంపేట రెవెన్యూ డివిజన్ ఎక్కడికి పోదు

-సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన టిడిపి శ్రేణులు.

**- తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**

**రాజంపేట, మేజర్ న్యూస్:** రాజంపేట అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని, ప్రజాభిషం మేరకే రాజంపేట నియోజకవర్గం కడప జిల్లాలో ప్రభుత్వం కలిపిందని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. మంగళవారం ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలను సరిదిద్దే క్రమంలో రాజంపేటను కడప జిల్లాలో కలపడం హర్షించదగ్గ విషయమని, పార్లమెంట్ కేంద్రమైన రాజంపేటను కాదని రాయచోట జిల్లా కేంద్రం చేయడం వలన రాజంపేట రైల్వే కోడూరు ప్రజల ఇబ్బందులను అర్థం చేసుకొని వారి అభిప్రాయాల మిగతా 2లో





# వెంకన్న సన్నిధిలో రైల్వేకోడూరు

-అంబరాన్ని అంటిన సంబరాలు

-తిరుపతి జిల్లాతో రైల్వే కోడూరుకు కొత్త గుర్తింపు

- సీఎం గారి డిప్యూటీ సీఎం నిర్ణయానికి ప్రజల కృతజ్ఞతలతో భారీ ర్యాలీ

-రైల్వే కోడూరు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించిన ముక్కా రూపానంద రెడ్డి, అరవ శ్రీధర్, జేపీసీ నాయకులు

**రైల్వే కోడూరు, మేజర్ న్యూస్:** వెంకన్న పాదాల చెంతకు రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజలనుచేర్చిన శుభసందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నిర్ణయానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ రైల్వే కోడూరు టిడిపి ఇంచార్జి ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో రైల్వే కోడూరు లో కృతజ్ఞత ర్యాలీలో భాగంగా సంబరాలు అంబరాన్ని అంటాయి. మంగళవారం రైల్వే కోడూరు మిగతా 2లో



# నేడు వైఎస్ఆర్‌సీపీ శాంతియుత నిరసన ర్యాలీ

-పార్టీకలతీతంగా ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలి

-వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పిలుపు

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా కేంద్రంగా ఉన్న రాయచోటిని తొలగించి మదనపల్లె జిల్లాకు తరలించాలన్న ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా, జిల్లా కేంద్రంగా రాయచోటిని యథా తథంగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 31న రాయచోటిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.



ప్రజల ఆకాంక్షల మేరకు ఏర్పడిన రాయచోటి జిల్లా కేంద్రాన్ని రాజకీయ నిర్ణయాలతో మార్చడం తీవ్ర అన్యాయమని విమర్శించారు. రాయచోటి ప్రజల హక్కుల కోసం, ప్రాంత అభివృద్ధి కోసం ఈ ఉద్యమం చేపడుతున్నామని స్పష్టం చేశారు.ర్యాలీ కార్యక్రమం బుధవారం ఉదయం 9.30 గంటలకు మిగతా 2లో




## రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన చిట్వేల్ విద్యార్థులు

### -విద్యార్థులను అభినందించిన ఉపాధ్యాయులు




**చిట్వేలి మేజర్ న్యూస్:** సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు ,ఆదేశాలతో నిర్వహిస్తున్న స్కిల్ డెవల గుర్మెంట్ కాంపిటీషన్ రాష్ట్రస్థాయి పోటీల యందు చిట్వేలు,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు యం. నవిత (మణి), కె.చేతన (నాగార్జున)రాష్ట్ర స్థాయిలో ద్వితీయ బహుమతి సాధిం చడం జరిగింది.పాఠశాలలలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ సంబంధించిన వృత్తివిద్యా ఉపాధ్యాయులు షేక్ రఫీ ,ఆధ్వర్యంలో విద్యార్థులచే స్వయంగా ,సోలార్ డిహైడ్రేటెడ్ ఫ్రూట్స్ ఇండస్ట్రీ ప్రాజెక్టును రూపొందించడం జరిగింది. నవంబర్ 7వ తేదీన రాయచోటి, డైట్ కళాశాల నందు జరిగిన జిల్లా స్థాయి స్కిల్ కాంపిటేషన్ పోటీల యందు ప్రథమ స్థానం పొంది, రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది.ప్రధానోపాధ్యాయులు బి.దుర్గా రాజు మాట్లాడుతూ,విద్యార్థులు చదువుతో పాటు వృత్తివిద్యా కోర్సుల యందు ప్రతిభ కనబరచడం హర్షించదగ్గ పరిణామం భవిష్యత్తులో వృత్తి విద్యా కోర్సుల యొక్క ప్రాధాన్యత ప్రముఖ పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రాజెక్టు గైడ్ టీచర్ రఫీ మాట్లాడుతూ ప్రాంతీయంగా పండినటువంటి పండ్లను వృధా కానీయకుండా, వాటిని డీహైడ్రేషన్ చేసి పౌడర్లుగా మార్చే ఇండస్ట్రీ వ్యాపారం చేసే విధానం బాగా ప్రాచుర్యంలోకి వస్తోంది. ఇలా చేయడం ద్వారా ప్రాంతీయంగా స్వయం ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయి. పండ్ల తోటల పెంపకం చేసే రైతులకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.తమ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి ద్వితీయ బహుమతి సాధించడం పట్ల ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులను గైడ్ టీచర్లు అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులైన భాస్కర్ రెడ్డి, విశ్వనాథం, శివ నారాయణ, చిన్న బాబు, నాగమణి, నాగలక్ష్మి మొదలగు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నమయ్య చరిత్రకు మదనపల్లెకు ఏమైనా సంబంధం ఉందా..?

### - మదనపల్లి పేరుతోనే మదనపల్లి జిల్లాను కొనసాగించాలి

### - సిపిఐ,కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో నిరసన

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లె ప్రజల ఆకాంక్ష మదనపల్లి జిల్లా అని,మదనపల్లి పేరునే జిల్లాగా ప్రకటించాలని సిపిఐ,కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో మదనపల్లి కార్యాలయం ముందు నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా సిపిఐ నాయకులు కృష్ణప్ప,సాంబశివ,మురళి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో మదనపల్లెని జిల్లాగా ప్రకటిస్తామని హామీ ఇచ్చినప్పటికీ,నేడు మదనపల్లి ప్రాంతానికి ఎలాంటి సంబంధం లేని అన్నమయ్య పేరును మదనపల్లెకు పెట్టడం సమంజసం కాదని,మదనపల్లికి చాలా ఘనమైన చరిత్ర ఉందని,ఈ ప్రాంతంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తత్వవేత్త జిడ్డు కృష్ణమూర్తి పుట్టిన ప్రాంతం, అనిబిసెంట్ హోంరూల్ ఉద్యమం బిటి కళాశాల వేదికగా ప్రారంభమయిందని,బీటీ కళాశాల వేదికగా విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ జాతీయ గీతాన్ని ఆంగ్లంలోకి అనువాదం చేశారని,ఆసియాలోనే అతిపెద్ద టమోటా మార్కెట్ ఈ ప్రాంతంలో ఉందని,ఆరోగ్యవరం మెడికల్ సెంటర్ టిబికి ప్రఖ్యాతిగాంచిన కేంద్రమని,మదనపల్లి ఆంధ్ర ఊటీగా పేరుగాంచిందని,ఇలాంటి గొప్ప విశిష్టత కలిగిన ప్రాంతానికి ఏమాత్రం సంబంధంలేని అన్నమయ్య పేరును పెట్టడం సమంజసం కాదన్నారు.కూటమి ప్రభుత్వంలో ఉన్న కొంతమంది నాయకుల రాజకీయ ప్రయోజనాల కోసమే మదనపల్లి జిల్లా కేంద్రంగా,జిల్లా పేరు మాత్రం అన్నమయ్య జిల్లాగానే కొనసాగిస్తున్నారన్నారు.ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టడానికి ఒక ప్రాంత చరిత్రను మరొక ప్రాంతానికి ఆపాదించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.అన్నమయ్య చరిత్రపైన కూటమి ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే అన్నమయ్య జిల్లా రాజంపేట కేంద్రంగా కొనసాగించి,మదనపల్లి జిల్లాను వెరుచేయాలే తప్పా మదనపల్లికి అన్నమయ్య జిల్లాగా పేరు పెట్టడం సరికాదన్నారు. ఇప్పటికైనా మదనపల్లి ప్రజల ఆకాంక్షను గుర్తించి మదనపల్లి పేరును జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ,కాంగ్రెస్ నాయకులు రెడ్డి శేఖర్,గంగాధర్, బాలు, ఎస్.కే.బాషా,శరత్ కుమార్ రెడ్డి,మహబూబ్ పీర్,ఆప్ పార్టీ నాయకులు సయ్యద్ రహీం తదితరులు పాల్గొన్నారు.




## వెంకన్న సన్నిధిలో రైల్వేకోడూరు



**(మొదటి పేజీ తరువాయి)**నియోజకవర్గ కేంద్రంలో కూటమి నాయకులు, జేఏసీ నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున కృతజ్ఞతా ర్యాలీలో పాల్గొన్నారు. ప్రధాని నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు ముక్కా రూపానంద రెడ్డి మరియు అరవ శ్రీధర్, జేఏసీ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాల పునర్విభజనలో భాగంగా రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని తిరుపతి జిల్లాలో ప్రకటించిన నేపథ్యంలో, ఈ కీలక నిర్ణయానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ రైల్వే కోడూరు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. టోల్గేట్ నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు జరిగిన ఈకృతజ్ఞత ర్యాలీలో రైల్వే కోడూరు నియోజక వర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి, ప్రభుత్వ విప్ మరియు రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్, జేఏసీ నాయకులు, తాతంశెట్టి నాగేంద్ర, పంతగాని నరసింహ ప్రసాద్, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ, రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని తిరుపతి జిల్లాలో చేర్చడం చారిత్రాత్మక నిర్ణయం అని.సాక్షాత్తు కలియుగ వైకుంఠనాథుడు తిరుమల వెంకటేశ్వర స్వామి పాదాలు చెంతకు రైల్వే కోడూరు నియోజకవర్గం చేరుకోవడం ఎంతో గర్వకారణం అని, ఈ అవకాశాన్ని కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, గౌరవ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి రైల్వే కోడూరు ప్రజల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. తిరుపతి జిల్లా పరిధిలోకి రావడం వల్ల రైల్వే కోడూరు నియోజకవర్గానికి పరిపాలనపరమైన సౌలభ్యం పెరగడమే కాకుండా, అభివృద్ధి, మౌలిక వసతులు, ఆధ్యాత్మిక పర్యాటకం మరింత వేగంగా ముందుకు సాగే అవకాశం ఉందని ఆయన అన్నారు. ముఖ్యంగా తిరుమల%–%తిరుపతి ప్రాంతానికి సమీపంగా ఉండటం వల్ల ప్రాంత ప్రజలకు కొత్త అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. అరవ శ్రీధర్ మాట్లాడుతూ, ఈ నిర్ణయం రైల్వే కోడూరు ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలను గౌరవిస్తూ, పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా తీసుకున్న ఈ నిర్ణయం భవిష్యత్తులో నియోజకవర్గ అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు.ర్యాలీ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి జైకొడుతూ నినాదాలు చేశారు. అలాగే నాయకులు ప్రజలు తమ ఆనందాన్ని నృత్యాల ద్వారా వ్యక్తం చేశారు.

## రాజంపేట అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



**(మొదటి పేజీ తరువాయి)**మేరకే రాజంపేటలో కడప జిల్లాలో, రైల్వే కోడూరు ను తిరుపతి జిల్లాలో కలిపారని, అయితే రాజంపేట ప్రజల మొదటి డిమాండ్ గా జిల్లా కేంద్రం ఉందని, జిల్లా కేంద్రం ఇవన్నీ పక్షంలో కడపలోనైనా కలిపేందుకు ప్రజల అభిప్రాయాలను గౌరవించి నిర్ణయం తీసుకున్నారని, కడప జిల్లాలో రాజంపేట ప్రత్యేక గుర్తింపు పొందుతుందని, గతంలో కూడా కడప తర్వాత అత్యధిక కార్యాలయాలు గల ప్రాంతం రాజంపేట అని, అన్నమయ్య జిల్లా ఏర్పడక ముందు కడపకు సమానంగా రాజంపేట రాజకీయంగా ఆర్థికంగా ఎదిగిందని, తిరిగి కడప జిల్లాలో కలపడం వలన ప్రజలు కూడా తమ సొంత ఇంటికి వచ్చినట్టు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలియజేశారు. రాజంపేట అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కూటమి ప్రభుత్వ హయాంలో రాజంపేట అభివృద్ధి దిశగా ముందుకు వెళుతుందని ఆయన తెలియజేశారు. అనంతరం రాజంపేటను కడప జిల్లాలో కలిపిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత నారా లోకేష్ చిత్రపటాలకు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్,పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు,ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మందా శ్రీనువాసులు,మండల పార్టీ అధ్యక్షులు మేడికొండు రవికుమార్ నాయుడు,పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి ఎస్కె కరీమ్,మాజీ కౌన్సిలర్ గుగ్గిళ్ళ చంద్రమౌళి,మండల ప్రధాన కార్యదర్శి జీ.వీ సుబ్బారాజు,కౌన్సిలర్ గుణకల చిన్న,తదితరులు పాల్గొన్నారు.

## నేడు వైఎస్ఆర్సీపీ

**(మొదటి పేజీ తరువాయి)** రాయచోటి పట్టణంలోని ఎస్ఎన్ కాలనీలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమై బంగ్లా సర్కిల్ వరకు భారీ శాంతియుత ర్యాలీగా కొనసాగుతుందని తెలిపారు.ఈ ర్యాలీకి ప్రజలు, విద్యావంతులు, మేధావులు, యువత, విద్యార్థులు, వివిధ ప్రజా సంఘాలు, వ్యాపార వర్గాలు పార్టీకలతీతంగా కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేయాలని శ్రీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. రాయచోటిని జిల్లా కేంద్రంగా కొనసాగించే వరకు పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు.

**పాస్‌పోర్టు పోయినది**

మాదినేని స్వాతి, భర్త మాదినేని ప్రసాద్, D.NO.1/141-A, రాజు కుంట గ్రామం, చిట్వేల్ మండలం, అన్నమయ్య జిల్లా, ఆంధ్ర ప్రదేశ్, పాసుపోర్టు నెంబర్, R1860951 మా ఇంటి నుండి చిట్వేల్ బస్టాండుకు ఆటోలో వెళుతుండగా పోయినది. దొరికినవారు అందజేయగలరు మనవి Cell. 9182201732




# రైల్వే కోడూరును వెంకన్న చెంతకు చేర్చిన వేళ విజయోత్సవ ర్యాలీ : బత్తిన గంగయ్య యాదవ్

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని తిరుపతిలో కలిపిన సందర్భంగా అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరులో ఆటో యూనియన్ అధ్యక్షులు,జనసేన నాయకులు బత్తిన గంగయ్య యాదవ్, అధ్యక్షులు సిద్దేశ్వర, సలహాదారుడు ఉదయ్ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ నుండి శ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి గుడి వరకు ఆటో లను ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ తమ నియోజకవర్గాన్ని తిరుపతిలో కలపడం ఎంతో సంతోషంగా ఉందని, తమ ఎన్నో కొన్ని సంవత్సరాలుగా ఉన్న కలను నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందని రైల్వే కోడూరు ప్రజలందరి తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు తెలియజేశారు. తఈ విజయోత్సవ ర్యాలీలో ఆటో యూనియన్ సభ్యులు, నియోజకవర్గ ఐదు మండలాల గ్రామాల నలుమూలల నుంచి వచ్చిన జనసందోహంతో ర్యాలీ నిర్వహించారు .ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బత్తిన గంగయ్య యాదవ్ తో పాటు కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

## కొత్త పాస్ పుస్తకాలు పంపిణీ

**చిన్నమండెం, మేజర్ న్యూస్:** చిన్నమండెం మండలంలోని మూడు రెవెన్యూ గ్రామపంచాయతీలో ఇటీవల రీ సర్వే పూర్తి అయినటువంటి భూములకు ఆయా సంబంధించిన రైతులకు కొత్త పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు టైలర్ నరసింహులు తెలిపారు గతంలో ఇచ్చినటువంటి పాస్ పుస్తకాల పై రాజకీయ ఫోటోలు ఉన్నాయని ప్రస్తుతం ప్రభుత్వం గత ప్రభుత్వంలో ఇచ్చినటువంటి పాస్ పుస్తకాలపై ఉన్నటువంటి ఫోటోలను తొలగించి కొత్తగా ప్రింట్ చేసి ఈ ప్రస్తుత ప్రభుత్వం పాస పుస్తకాలు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు ఆయా గ్రామాలకు పాసుపుస్తకాలు సిద్ధంగా ఉన్నాయని ఆయన తెలిపారు వండాడి గ్రామపంచాయతీలో ఈఆర్ఓ శ్రీనివాసులు జనవరి రెండో తేదీ 2026 శుక్రవారం రోజు పొండాడి గ్రామ సచివాలయంలో రైతులకు పాసుపుస్తకాలు పంపిణీ జరుగుతున్నట్లు ఆయన తెలిపారు అలాగే కొత్తపల్లి జనవరి 5వ తేదీన మల్లూరు గ్రామపంచాయతీలో ఆరవ తేదీన పాసుపుస్తకాలు సచివాలయం నందు పంపిణీ కార్యక్రమం ఆయా వీఆర్వోల ద్వారా పంపిణీ జరుగుతుందని వారు తెలిపారు బోనముల గ్రామపంచాయతీలో జనవరి 8వ తేదీ 2026 రైతులకు ఆ గ్రామ సచివాలయంలో కొత్త పాస్ పుస్తకాలు పంపిణీ జరుగుతుందని ఈ మూడు రెవెన్యూ గ్రామపంచాయతీలో రైతులు వారి వారి పాస్ పుస్తకాలు తీసుకోవాల్సిందిగా తాహిల్లారు నరసింహులు కోరారు దూర ప్రాంతాల్లో ఉన్నటువంటి వారు సమయానికి రానందువల్ల మండల తహసిల్దార్ కార్యాలయంలో వచ్చి తీసుకోవాలని ఆయన కోరారు.

## గోవింద నామంతో మారు మ్రోగిన వెంకటేశ్వర స్వామి ఆలయం

**-వంశపారంపర్య ధర్మకర్త చెట్లూరి శేఖర్ ఆలయం వద్ద ఏర్పాట్లు**



**చిట్వేలి, మేజర్ న్యూస్:** అత్యంత వైభవంగా తిరుమల పుణ్యక్షేత్రం లో స్వామి వారికి జరిగే కంకర్యాలుతో పోలిన ఆలయం వెంకటేశ్వర స్వామి, చిట్వేలి మండలం కేఎస్ అగ్రహారంలో వెలసిన ఆదేవదేవుని దివ్యదర్శనం వైకుంఠ ఏకాదశి పర్వదినాన పురస్కరించుకుని మంగళవారం, తెల్లవారుజామున నుండి ఉత్తరద్వార దర్శనం ఆలయ నిర్వహకులు ఏర్పాటు చేశారు. వందలాది మంది భక్తులు ఆలయానికి చేరుకొని ఉత్తర ద్వారా దర్శన భాగ్యాన్ని భక్తులు ధరించారు. ఆలయానికి విచ్చేసే భక్తులు గోవిందా గోవిందా అంటూ నినాదాలు చేశారు. భక్తిశ్రద్ధలతో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసే భక్తులకు తీర్థ ప్రసాదాల వినియోగాన్ని ఏర్పాటు చేయడంతో పాటు ప్రత్యేక స్వామి వారి పులిహోర భక్తులకు అందజేశారు.







# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**-దుద్యాల వడ్డెపల్లె ప్రజలకు మా కుటుంబం పై ఉన్న అభిమానం మరువలేనిది**
**-రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు**
**-మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు**



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: రాయచోటి నియోజకవర్గం సంబేపల్లె మండలం దుద్యాల గ్రామం వడ్డేపల్లె ప్రజలకు మా కుటుంబంపై ఉన్న అభిమానం ఎప్పటికీ మరువలేనని రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు తెలిపారు.మంగళవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా వడ్డేపల్లెలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.అడుగడుగునా ప్రజలు శాలువలు కప్పి పూలమాలతో సత్కరించారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలకు మెండుగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరితో ఆప్యాయంగా పలకరిస్తూ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులందరూ కలిసికట్టుగా నిర్వహించిన ఈ కార్యక్రమం ఎంతో పవిత్రమైనదని తెలియజేశారు.అనంతరం గ్రామస్తులు స్వామివారి కల్యాణోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అందరితో కలిసి భోజనం చేశారు. ప్రత్యేకంగా మహిళలు గ్రామస్తులు మాజీ ఎమ్మెల్యే మాజీ ఎంపీ పెద్దాయన కీర్తిశేషులు పాలకొండరాయుడు పై ఉన్న అభిమానాన్ని వ్యక్తపరిచారు. మా కుటుంబంపై చూపుతున్న మీఅభిమానం మీ ప్రేమ మిమ్ములను మర్చిపోమని ఆయన తెలియజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర అర్ధరాత్రి వేడుకలు రోడ్లపై నిషేధం : సీఐ రామచంద్ర



**కలికిరి మేజర్ న్యూస్:** 2026 నూతన సంవత్సర వేడుకలు అర్ధరాత్రి రోడ్ల పై జరుపుకోవడం పూర్తిగా నిషేధమని కలికిరి అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె.రామచంద్ర తెలిపారు. డిసెంబర్ 31వ తేది రాత్రి 10 గంటల్లోపు వేడుకలు పూర్తి కావాలని, రోడ్ల పై కేకులు కట్ చేసి వేడుకలు జరుపుకోవడం నిషేధం అని, మద్యం తాగి పబ్లిక్ ప్లేస్‌లలో గొడవలకు పాల్పడి, ఆకతాయి చేష్టలు చేసి ప్రజలకు ఇబ్బంది కలిగించకూడదని, డిసెంబర్ 31వ తేది రాత్రి డ్రంక్ డ్రైవ్ గురించి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, మద్యం తాగి వాహనాలు నడిపే వారి పై కేసులు నమోదు చేస్తామని, మైనర్లు వాహనాలు నడిపితే, వారిపై మరియు వారి తల్లిదండ్రులపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ద్విచక్రవాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్ ధరించాలని, వాహన చోదకులు సీట్ బెల్ట్ ధరించాలని, అధిక శబ్దంతో డీజేలు, లౌడ్ స్పీకర్లు వినియోగించడం పటాసులు, బాణాసంచా పేల్చడం నిషేధంఅని ప్రజలకు, వాహనాలకు ప్రమాదం కలిగించేలా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అసభ్య ప్రవర్తన, అశ్లీల నృత్యాలు/చేష్టలు నిషేధంపై నియమాలు ఖచ్చితంగా పాటించి, ప్రశాంతంగా వేడుకలు జరుపుకొని పోలీస్ వారికి సహకరించాలని, మండల ప్రజలకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినారు.

# వైభవంగా ముక్కోటి ఏకాదశి పూజలు



**పెద్దతిప్పసముద్రం. మేజర్ న్యూస్:** పెద్దతిప్పసముద్రం మండల కేంద్రం పిటియంలో వెలసిన ప్రసన్న పార్వతి సమేత వీరు పాక్షేశ్వర స్వామి ఆలయంలో శివాలయం నిర్వాకులు సనగరం పట్టాభి రామయ్య ఆధ్వర్యంలో ముక్కోటి ఏకాదశి ప్రత్యక పూజలు నిర్వహించారు. శివాలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా మంగళవారం ఉదయం శ్రీ ఆంజనేయస్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి అదేవిధంగా శివాలయం ఆవరణంలో సుందరంగా రంగురంగుల ముగ్గులు వేసి ముస్తాబు చేశారు.పంచామృత అభిషేకం. తమలపాకుల పూజ. వడమాల. మన్యసూక్త పారాయణం.మన్యసూక్త హెూమము. పూర్ణోహుతి. మహా మంగళ హారతి వివిధ పూజలను నిర్వహించారు. అలాగే సాయంత్రం 5.30 నిమిషాల నుండి 1008పార్థవ లింగాలతో సహస్ర లింగర్చన మహా మంగళహారతి కార్యక్రమాలను నిర్వహించారు.అనంతరం ఆలయానికి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం ఆలయ సేవకులు సనగరం పట్టాభి రామయ్య ఏర్పాటు చేశారు.ఈ పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గుంటి వెంకటేశ్వర ప్రసాద్‌కు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్సీ బత్యాల





**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు నియోజకవర్గం చిట్వేల్ టౌన్ నివాసి 2004 నుండి 2009 వరకు కాంగ్రెస్ పార్టీలో రైల్వేకోడూరు ఎమ్మెల్యేగా పనిచేసినటువంటి వ్యక్తి గుంటి వెంకటేశ్వర ప్రసాద్ అనారోగ్యంతో హాస్పిటల్లో చికిత్స పొందుతూ మృతిచెందగా మంగళవారం వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకారం శివయ్య, సురేష్ యాదవ్, మాదాసు హరి ఇంకా పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
31 డిసెంబర్ 2025

# వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

▪ దుద్యాల వడ్డేపల్లె ప్రజలకు మా కుటుంబంపై ఉన్న అభిమానం ఎనలేనిది ▪ రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు



**సంబేపల్లి,మేజర్‌న్యూస్ :** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం సంబేపల్లె మండలం దుద్యాల గ్రామం వడ్డేపల్లె లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. గ్రామస్తులు మంగళ వాయిద్యాలతో ప్రసాద్ బాబుకు ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా పూలమాలలతో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుద్యాల గ్రామం వడ్డేపల్లి ప్రజలకు మా కుటుంబంపై ఉన్న అభిమానం ఎప్పటికీ మరువలేనన్నారు. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తు లందరూకలిసికట్టుగానిర్వహించిన ఈ కార్యక్రమం ఎంతో పవిత్రమైన దని పుణ్య కార్యక్రమమని తెలియజేశారు. అనంతరం గ్రామస్తులు స్వామి వారి కల్యాణోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్ర మంలో పాల్గొన్నారు. అందరితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. టిడిపి నాయకులుకార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# మూడుకోట్ల ఏకాదశులతో సమానం ముక్కోటి ఏకాదశి

▪ ఉత్తరద్వార దర్శనంతో ఎంతో పుణ్యం లభిస్తుంది ▪ ప్రత్యేక పూజలు నిర్వహించిన నిస్సార్ అహ్మద్

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పవిత్రమైన రోజులలో ముక్కోటి ఏకాదశి ఒకటని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిసార్ అహ్మద్ పేర్కొన్నారు. మదనపల్లె రూరల్,కోళ్లబైలు పంచాయతీ,అమ్మచెరువుమిట్ట శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వారగుండా వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ముందుగా స్థానిక వైసిపి నాయకులు నిసార్ అహ్మదుకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా నిసార్ అహ్మద్ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శన అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయం పూజారులు శఠగోపం తలపై పెట్టి దీవెనలు అందించారు. అనంతరం భక్తులకు నిసార్ అహ్మద్ చేతుల



మీదుగాఅన్నదానంనిర్వహించారు. ఈ సందర్భంగా నిసార్ అహ్మద్ మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశికి విశేషమైన విశిష్టత ఉందన్నారు. ఉత్తర ద్వార దర్శనంకోటిపుణ్యాలు ఇస్తుందన్నారు. ఒక్క ఏకాదశి మూడు కోట్ల ఏకాదశులతో సమమైన పవిత్రమైన రోజు అని ముక్కోటి ఏకాదశి అంటారని వెల్లడించారు. ముక్కోటి ఏకాదశి నాడే హాలా హలం, అమృతం రెండూ పుట్టాయని,ఈ రోజునే శివుడు హాలాహలంమింగాడనేప్రతీతిఅన్నారు. మహాభారత యుద్ధంలో భగవద్గీతను కృష్ణుడు అర్జునునికి ఇదే రోజున ఉపదేశించాడని విశ్వాసం ఉందన్నారు. హిందూ పురాణాల ప్రకారం ముక్కోటి ఏకాదశి నాడుఉత్తరద్వారదర్శనంచేసుకోవడం పుణ్యంలభిస్తుందని విశ్వసిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో నిసార్ అహ్మదుతోపాటు చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు శీలం రమేష్,దండు రామాంజులు, కృష్ణారెడ్డి,రామమోహన్,మధు,కౌన్సిలర్లు రామిశెట్టి శివయ్య,ఈశ్వర్ నాయక్, పూజారి చరణ్,శ్రీకాంత్, మిలటరీ మల్లికార్జున రెడ్డి,కొత్తపల్లె మహేష్ బాబు,యూనస్, సాదిక్, యాసిన్, సమద్,పురాణం వెంకట్రమణఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మిట్స్ వర్శిటీలో క్వాలిటీ మైండ్ సెట్ అంశంపై హాండ్స్ ఆన్ వర్కుషాప్

– హాజరైన సి.జి.ఐ కంపెనీ కన్సల్టింగ్ డెలివరీ మేనేజర్ వినోత్ కుమార్ బోజరాజ

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలోగల మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం వారు మిట్స్ ఇనిస్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ ఇండియా(ఐఈఐ) స్టూడెంట్ చాప్టర్ వారి ఆధ్వర్యంలో క్వాలిటీ మైండ్ సెట్ అండ్ టెస్ట్ ఆటోమేషన్ అనే అంశంపై రెండు రోజులపాటు హాండ్స్ ఆన్ వర్కుషాపును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెన్నైకి చెందిన సి.జి.ఐ ఇన్ కార్పొరేషన్ కంపెనీ కన్సల్టింగ్ డెలివరీ మేనేజర్ వినోత్‌కుమార్‌బోజరాజపాల్గొన్నారు. ఈ సందర్భంగాఆయనమాట్లాడుతూప్రతి సాఫ్ట్‌వేర్ అభివృద్ధి దశలో ముందుగానే నాణ్యతపై దృష్టి పెట్టాలని, డెవలపర్స్, టెస్టర్స్, బిజినెస్ అనలిస్ట్ అందరూ కలిసి పనిచేస్తే మంచి నాణ్యత గల ఫలితాలు వస్తాయని తెలిపారు. క్వాలిటీ మైండ్ సెట్ ద్వారా సాఫ్ట్‌వేర్ అభివృద్ధి ప్రారంభ దశ నుంచే నాణ్యతపై దృష్టి పెట్టడం, లోపాలు రాకుండా ముందుగానే జాగ్రత్తలు తెలుసుకోవడంద్వారా వినియోగదారులకు నమ్మకమైన, సురక్షితమైన మరియు స్థిరమైన సాఫ్ట్‌వేర్‌ను అందించవచ్చునన్నారు. కేవలం చివరిదశలో టెస్టింగ్ చేయడం కాకుండా ప్రతి డెవలప్మెంట్ దశలో నాణ్యతను కాపాడడం వల్ల సమయం,ఖర్చు రెండూ తగ్గుతాయ న్నారు. అలాగే టెస్ట్ ఆటోమేషన్ సాఫ్ట్‌వేర్ నాణ్యతను మరింత మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తూ ఆటోమేషన్ టూల్స్ సహాయంతో టెస్టింగ్‌ను వేగంగాఖచ్చితంగా నిర్వహించవచ్చునని తెలిపారు. టెస్ట్ ఆటో మేషన్ ద్వారా మాన్యువల్ టెస్టింగ్‌ను ఆటోమేటిక్‌గా చేయడానికి ఉపయోగపడే టూల్స్, డేటా,కీవర్డ్ వంటి ఆటోమేషన్ ఫ్రేమ్‌వర్క్ ను జావా,పైథాన్ వంటి సాధనాలకు అవసరమైన



నైపుణ్యాలు,అలాగే సాఫ్ట్‌వేర్ టెస్టింగ్‌లో ఏఐ యొక్క ప్రస్తుత మరియు భవిష్యత్ పాత్ర గురించి వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులకు సాఫ్ట్వేర్ టెస్టింగ్ మరియు సమస్య పరిష్కారాలపై హాండ్స్ ఆన్‌కార్యక్రమాలనునిర్వహించారు. అంతేకాకుండా సాఫ్ట్‌వేర్ టెస్టింగ్‌లో ఉన్న కెరీర్ అవకాశాలు, క్వాలిటీఆటోమేషన్ ద్వారా విద్యార్థులు సాధించగల అవకాశాలపైఅవగాహనకల్పించారు. ఈ కార్యక్రమంలో డీన్ – స్కూల్ ఆఫ్ కంప్యూటింగ్ డాక్టర్ చంద్ర ప్రకాష్ గుప్తా,విభాగాధిపతి డాక్టర్ ఎం.శ్రీదేవి,కో– ఆర్డినేటర్స్ కె.సెంథిల్ కుమార్, ఆర్.విజయగంత్ విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లాగా మదనపల్లిను ప్రకటించడం హర్షణీయం

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన నల్లారి

**కేవిపల్లి మేజర్‌న్యూస్ :** మదనపల్లి జిల్లాగా ప్రకటిండం హర్షణీయమని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ కు పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణంలోని సిఎన్ఆర్ కళాశాలలో యువతీ యువకులకు జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయనముఖ్యఅతిథిగాపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాల కొరకు మదనపల్లి ను అన్నమయ్య జిల్లా ఏర్పాటుతో ప్రజలకు మెరుగైన పాలన అభివృద్ధి సౌకర్యాలు అందుతాయని ముఖ్యంగా రవాణా విద్య వైద్యం ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని స్థానిక వ్యాపారులకు ఊతం లభిస్తుందని, అలాగే పరిశ్రమలు, ప్రోత్సాహం లభించడమే కాకుండా ప్రజల జీవన ప్రమాణాలను పెంచుతుందని ఆయన పేర్కొన్నారు. దాంతో పాటు ప్రభుత్వ కార్యాలయాలుఏర్పడడం వలన పరిపాలన సులభతరం, సంక్షేమ పథకాలు వేగంగా అందడం, మౌలిక సదుపాయాలు రోడ్లు విద్యుత్ నీటి సరఫరా పారిశుధ్యం వంటివి అభివృద్ధి చెందుతాయని ఆయన



తెలిపారు. అంతేకాకుండా కడప జిల్లా గండికోట నుండి 2 వేల కోట్లతో జలజీవన మిషన్ కింద సాగు నీరు,త్రాగునీరు అందిస్తామని అన్నారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమం, రాబోయే తరాల భవిష్యత్తు కోసం నల్లారి కుటుంబం కట్టుబడి ఉందని నల్లారి కుటుంబాన్ని ఆదరించిన మీకందరికీ ఎప్పటికీ రుణపడి ఉంటామని ప్రజా ప్రయోజనాలే మాకు ముఖ్యమని ఆయన తెలిపారు.

# వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఒంటిమిట్ట ఆంజనేయ స్వామి ఆలయంలో అన్నదానం, భజన కార్యక్రమాలు



**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** వైకుంఠ ఏకాదశి శుభ సందర్భంగా ఒంటిమిట్ట లోని ఆంజనేయ స్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో అన్నదాన కార్యక్రమం, భజన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున నుంచే భక్తులు ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో జడ్పీటీసీ ముద్దు కృష్ణారెడ్డి పాల్గొని భక్తులతో కలిసి అన్నదాన సేవలందించారు. అనంతరం నిర్వహించిన భజన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని హరినామ సంకీర్తనలతో ఆలయ పరిసరాలను భక్తి భావాలతో మార్మోగించారు. ఈ కార్యక్రమాల్లో కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, బుజ్జి,చెరువుచైర్మన్ కే. వెంకటరమణ, ఎంవి. రమణ, బాలకృష్ణ, శ్రీనివాసులు తదితరప్రముఖులుపాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఒంటిమిట్టతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.



# నాగరాజు ఆకస్మిక మృతి టిడిపికి తీరనిలోటు

ప్రగాఢ సంతాపం తెలియజేసిన టిడిపి మాజీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు



**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట గ్రామపంచాయతీ లోని 45వ బూత్ కమిటీ కన్వీనర్ టిడిపి యువ నాయకుడు మల్లెల నాగరాజు తిరుపతి హాస్పిటల్లో ఆకస్మికంగా మృతి చెందడంతో మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు నాగరాజు మృతి తీరని లోటు అని తెలియజేశారు. నాగరాజు కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలియజేస్తూ అతనికి పార్టీ తరపున ప్రగాఢ సంతాపం తెలియజేశారు

# నూతన సంవత్సర వేడుకల్లో అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై సుస్మిత



**వీరబల్లి మేజర్‌న్యూస్ :** డిసెంబర్ 31న నిర్వహించే నూతన సంవత్సర వేడుకల్లో ప్రజలుఅప్రమత్తంగాఉండాలని, సంబరాల పేరిట మద్యం సేవించి ఇతరులకు ఇబ్బంది కలిగించినా లేదా జూదం ఆడినా కఠిన చర్యలు తీసు కుంటామని ఎస్సై సుస్మిత హెచ్చ రించారు. నూతన సంవత్సరవేడుకలు సజావుగా, శాంతియుతంగా జరిగేలా పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు చట్టాన్ని గౌరవిస్తూ సంయమనం పాటించాలని సూచించారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనం నడిపితే కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తామని స్పష్టం చేశారు. ప్రజల భద్రత దృష్ట్యా ఎవ్వరూ నిబంధనలు ఉల్లంఘించకుండా సహకరించాలని ఆమె కోరారు. మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కూటమి నాయకులు



**వీరబల్లి,మేజర్ న్యూస్ :** జిల్లాల పునర్విభజనలో భాగంగా ప్రభుత్వం మదనపల్లె ను జిల్లా కేంద్రం గ ఏర్పాటు చేయడంతో ఈ పరిస్థితుల్లో ఆ ప్రాంతం మా మండలానికి దూరం కానున్న నేపథ్యంలో కడప జిల్లాలో వీరబల్లి మండలం తో పాటు రాజంపేట నియోజకవర్గం కలపడం హర్షించదగ్గ విషయమని వీరబల్లి మండలం టిడిపి అధ్యక్షులు ఎం. భాను గోపాల్ రాజు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని తెలుగుదేశం కార్యాలయం వద్ద మంగళవారం కూటమి నాయకులతో కలిసి చంద్రబాబు ,పవన్ కళ్యాణ్ , లోకేష్ జగన్మోహన్ రాజు ల చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. థాంక్యూ సీఎం సార్ అంటూ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలకు విరుద్ధంగా జిల్లాలను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఈ పరిస్థితుల్లో ప్రజల సౌకర్యం , పాలన సౌలభ్యం కోసం అన్ని నియోజకవర్గాలను దృష్టిలో ఉంచుకొని కూటమి ప్రభుత్వం జిల్లాల విభజనలో భాగంగా తీసుకున్న నిర్ణయాలు ఆమోదించదగ్గ విషయమని తెలిపారు. మా మండలానికి కడప జిల్లా కేంద్రం 40 కిలోమీటర్ల దూరంలో ఉందన్నారు. రాయచోటి దగ్గరగానే ఉండేదని, అయితే మదనపల్లి సుమారు 90 కిలోమీటర్ల దూరం అవుతుందని చెప్పారు. తొలిగడప దేవుని కడప, అంతేకాక స్వాతంత్ర్యం ముందు తర్వాత కూడా శతాబ్దానికి పైగా జిల్లా కేంద్రంగా ఉన్న కడపలో కలపడం శుభ పరిణామం అని ఆయన తెలియజేశారు. ఈ పరిస్థితుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మంత్రినారా లోకేష్ తీసుకున్న ఈ నిర్ణయం పట్ల మండల వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. అలాగే ఈ మండలాలు కడప జిల్లాలోనే కలపాలని రాజంపేట ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు మంత్రివర్గ కమిటీ దృష్టికి తీసుకెళ్లి ఒప్పింప చేయడం పట్ల వారికి మండలంలోని కూటమి నాయకులు తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తునా మన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు వై .రెడ్డప్ప రెడ్డి, వై రామ్మోహన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ పి. చలపతి, జనరల్ సెక్రెటరీ రామాంజనేయులు, బిజెపి సీనియర్ నాయకులు నరేంద్రగౌడ్, జనసేన మండల కన్వీనర్ వెంకటేష్, సీనియర్ నాయకులు నాగార్జున, గ్రామ కమిటీ అధ్యక్షులుఆంజనేయులురెడ్డి, రాజరాజు, ధర్మారెడ్డి, ప్రసాద్ రాజు, వీరామృత నాయుడు, మాజీ సర్పంచ్ మల్లికార్జున యాదవ్, సొసైటీ డైరెక్టర్ లక్ష్మిరెడ్డి, ఐటిడిపి మండల కన్వీనర్ వెంకటరమణ, ఎస్సీసెల్ కన్వీనర్ అల్లి బాబు,సీనియర్ నాయకులు సిద్దిరాజు,సీతారామరాజు,హరి, నాగప్ప నాయుడు, వెంకటరామరాజు, జాఫర్, నాని రాయల్, విజయ భాస్కర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉర్దూ సాహిత్యానికి మహమ్మద్ హాషిం సేవలు చిరస్మరణీయం



## డీఈఓ సుబ్రహ్మణ్యం



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** ఉర్దూ సాహిత్య రంగానికి షేక్ మహమ్మద్ హాషిం అందించిన సేవలు ప్రశంసనీయమని జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రహ్మణ్యం అన్నారు. మంగళ వారం మధ్యాహ్నం రాయచోటి డైట్లో ఆధునిక ఉర్దూసాహిత్యంఅంశంపై నిర్వహించిన సమా వేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ షేక్ మహమ్మద్ హాషిం తన రచనల ద్వారా పాఠకు లను ఆలోచింప జేసేలా, సమాజానికి స్పష్టమైన సందేశంఅందించేలాసాహిత్య సేవలు అందించా రని కొనియాడారు. ఉర్దూ భాషా వికాసానికి ఆయన చేసిన కృషి భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.షేక్ మహమ్మద్ హాషిం డాక్టరేట్ సాధించడం వ్యక్తిగత గౌరవంతో పాటు ఉర్దూ సాహిత్యానికి వచ్చిన గుర్తింపుగా భావించాల న్నారు. ఇలాంటి విద్యా, సాహిత్య సాధనలు యువతను సాహిత్య రంగం వైపు మరింత ప్రేరేపిస్తాయని తెలిపారు.అనంతరం డాక్టరేట్ పొందినషేక్ మహమ్మద్ హాషిం ను పూలమాలలు, దుశ్శాలువులతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డైట్ ఇన్‌చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి, అసిస్టెంట్ ఏఎంఓ అసాదుల్లా భాష,అన్నమయ్యజిల్లారూట ప్రెసిడెంట్ సభాతు ర్రహ్మాన్, ప్రధాన కార్యదర్శి జాఫర్ ఉద్దీన్, గణిత సహ ఉపాధ్యాయులు సునీర్, ప్రముఖ ఉర్దూ కవి యూనుస్ తయ్యబ్, సహారా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఆఫ్తాబ్ ప్రధాన కార్యదర్శి అమీర్ అలీ, సోషల్ యాక్టివిటీస్ట్ ఆరిఫ్,అధ్యాపకులు, సాహి త్యాభిమానులు, విద్యార్థులు పాల్గొన్నారు.ఖ

# రెవెన్యూ గ్రామ సభలలో నూతన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ

## – రాష్ట్ర ప్రభుత్వ చిహ్నంతో కూడిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ – జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

**రాయచోటి, మేజర్‌న్యూస్ :** జనవరి 02 నుండి 09 వరకు జరగనున్న రెవెన్యూగ్రామసభలలోనూతనపట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ జరగనుందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే జరిగిన గ్రామాలలో రాజకీయ పార్టీ లోగోలుపేర్లనుతీసివేసిరాష్ట్ర ప్రభుత్వ చిహ్నాన్ని కలిగిన పట్టాదారు పాసుపు స్తకాలనురెవెన్యూ గ్రామసభలలో పంపిణీ చేయనున్నారని పేర్కొన్నారు. నూతన పట్టాదారుపాసుపుస్తకాలపంపిణీగురించిఅన్నిమండలాలతాసిల్దారులకు రెవె న్యూ సిబ్బందికి తగిన ఆదేశాలు జారీ చేశామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# మదనపల్లి జిల్లా ఏర్పాటుతో సంబరాలకు అందరూ సిద్ధం కావాలి

## – ఎమ్మెల్యే మహ్మద్ షాజహాన్ బాషా



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లె ప్రాంత ప్రజల 114 సంవత్సరాల ఆకాంక్షను నెరవేరుస్తూ మదనపల్లెని జిల్లా కేంద్రంగా ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ ప్రజా సంఘాలు,రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకునేందుకు సిద్ధం కావాలని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా పిలుపునిచ్చారు.మంగళవారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజా సంఘాలు,రాజకీయ పార్టీల నేతలు కలిసి ఆయన పాల్గొన్నారు.మదనపల్లి జిల్లా సాధన కోసం మదనపల్లి జిల్లా జేఏసీ,సాధన సమితి ఆధ్వర్యంలో 335 రోజులు పాటు అలుపెరగని పోరాటం నిర్వహించిన ప్రజా సంఘాలు,రాజకీయ పార్టీల నేతలు మదనపల్లి జిల్లా కేంద్రంగా ప్రకటించడంతో సంబరాలు నిర్వహించేందుకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు.జనసేన,బిజెపి,ఎమ్మార్పీఎస్,మాల మహా నాడు,బాస్,వాల్మీకి సంఘం,ఆటో యూని యన్ నాయకులు,బహుజన సేన, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్న సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మదనపల్లి ప్రాంత ప్రజల 114 సంవత్సరాల కలను నెరవేరుస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మదనపల్లి కేంద్రంగా జిల్లాను ప్రకటించడం జరిగిందని,335 రోజులు పాటుపెద్దఎత్తునఉద్యమాలు చేపట్టిన ప్రజా సం ఘాలు రాజకీయ పక్షాలు నేడు అనగా బుధవారం జరిగే విజయోత్సవ ర్యాలీ అనంతరం జరిగే కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు.అన్నమయ్య మదనపల్లి జిల్లాగా ప్రకటించడంతో కొంతమంది అసమ్మతిని తెలియజేశారు.మదనపల్లి కేంద్రంగా జిల్లా ఏర్పాటు కావడంతో సంబరాలు చేసు కోవడానికి ప్రతి ఒక్కరూ కలిసి రావాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంకు చైర్మన్ నాదెండ్ల విద్యాసాగర్,మాల మహానాడు రాష్ట్ర నేత యమలా సుదర్శనం, బాస్ వ్యవస్థాపక అధ్యక్షులు పిటిఎం శివప్రసాద్, బహుజన సేన నేత శ్రీ చందు,వాల్మీకి సంఘం నేత హరికృష్ణ,ఎమ్మార్పీఎస్ నేతనరేంద్రమాదిగ,ఆరేటి వాసు,ఫోర్డ్ లలితమ్మ, చైతన్యఅనాథబాలలపునరావసకేంద్ర నిర్వాహకులు ఆనందన్, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు నాగేంద్ర కుమార్,విద్యార్థి విభాగం నేత లక్ష్మీపతి, తెలుగు దేశం నాయకులు పోతబోలు సుధాకర్, నాగూర్ వలి,ఎస్. ఆర్.షంషీర్,బాలు స్వామి,జేవి రమణ, రామిశెట్టి కృష్ణ (కమలామర్రి),సురేందర్ రెడ్డి,చిన్న మహేష్,మల్లికార్జున నాయుడు, ఆర్. నీలకంఠ,మోడెం సిద్ధప్ప,జంగాల వెంకటరమణ, ఏఎంసీ చైర్మన్ జంగాల శివరాం,పెద్దఎత్తున ప్రజా సంఘాలు రాజకీయ పార్టీ నేతలు పాల్గొన్నారు.

# త్వరలో జరగబోయే భూముల రి సర్వే పై గ్రామసభ




**రాజంపేట రూరల్ మేజర్ న్యూస్ :** రాజంపేట మండలం ఊటుకూరులో త్వరలో జరగబోయే భూముల రీసర్వేపై మంగళవారం మండల రెవెన్యూ స్థాయి అధికారులు ఊటుకూరు గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. రెవెన్యూ అధికారులు మండల సర్వేయర్ వెంకటసుబ్బయ్య , ఊటుకూరు విఆర్ఓ శివ రాజా, పంచాయతీ సెక్రెటరీ కే శ్రీధర్, సచివాలయ సర్వే సాయి హేమ, చేపట్టిన ఈ గ్రామసభ కార్యక్రమంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఈ సభలో గ్రామ సరిహద్దులు, బ్లాక్ బౌండరీలు ,రైతులకు నోటీసులు జారీ చేయటం, రీసర్వ్ ప్రక్రియ గురించి రైతులకు వివరించారు . ఈ సందర్భంగా రెవిన్యూ అధికారులు మాట్లాడుతూ రైతులు ప్రజలు ఈ రీ సర్వే కార్యక్రమానికి సహకరించి ప్రతి ఒక్కరూ ఈ రి సర్వే కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాజంపేట మండల తాసిల్దార్ పీర్ మున్ని తెలియజేసినట్లు వారు ప్రజలకు తెలియజేశారు.

# ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వ బీమా వినియోగించుకోండి




**తంబళ్లపల్లె,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలం గంగిరెడ్డిపల్లి కు చెందిన ఎం అశోక్ నాయుడు ఇటీవల కాలంలో ప్రమాదంలో మృతి చెందాడు. కేంద్ర ప్రభుత్వ బీమా పథకాల ద్వారా భీమా పొందిన లబ్ధిదారులకు భవిష్యత్తులో ఆ కుటుంబాలకు శ్రీరామరక్షగా నిలుస్తుందని విడ్స్, సీఎఫ్ఎల్ ప్రతినిధులు హరికృష్ణ, టి శ్రీనివాస ప్రసాద్, కె శోభన్ ప్రదీప్ లు సూచించారు. మంగళవారం ఆయనకు ఆర్.బి.ఐ సౌజన్యంతో ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన మరియు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం ద్వారా రూ4 లక్షలు ఆయన తండ్రి ఆంజనేయులకు చౌడసముద్రం గ్రామీణ బ్యాంకు మేనేజర్ దినేష్ పెరుమాళ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బ్యాంకుల్లో అకౌంట్ చేసుకొని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తంబళ్లపల్లె, పెద్దమండెం, కురబలకోట మండలాలలో విడ్స్(వాలంటరీ ఇంటిగ్రేటెడ్ సొసైటీ) మరియు సి ఎఫ్ ఎల్(ఆర్థిక అక్షరాస్యత కేంద్రం) లు బ్యాంకు వినియోగదారుల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. లబ్ధిదారులు బ్యాంక్ అకౌంట్లు చేయించడం, భీమా పథకాలపై అవగాహన, సైబర్ నేరాలు, లోన్ యాప్స్, బెట్టింగ్ యాప్స్ నష్టాలపై యువతకు సూచనలు, సలహాలు చేసి వారిలో చైతన్యం తేవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ బ్యాంక్ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయములో ఉత్తర ద్వార దర్శనం



**పెనగలూరు, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా పెనగలూరు మండలం పెనగలూరు గ్రామంలో వెలిసిన శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయం నందుముక్కోటిఏకాదశి రోజు పురస్కరిం చుకొని శ్రీ రుక్మిణి సహిత శ్రీ సంతాన వేణుగోపాల స్వామిని ఉత్తర ద్వారం ద్వారా మంగళవారం ఉదయం 5గంటల నుండి భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ ఆలయానికి మండల వ్యాప్తంగాఅనేక మందిమహిళలుతదితరులు తొలిదర్శనం చేసుకు న్నారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు ఆచరించారు.భక్తులకు గోత్రనామా లతో పూజలు చేశారు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.

## ఆలయాల్లో ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు



**ములకలచెరువు, మేజర్‌న్యూస్** : ములకలచెరువు మండలంలో మంగళ వారంఆలయాలలోముక్కోటిఏకాదశివేడుకలువైభవంగా జరిగాయి. కనుగొం డలో వెలిసిన కనుకొండ రాయస్వామి ఆలయం, స్థానిక కరెంట్ ఆఫీస్ సమీపంలోవెలసినచౌడేశ్వరిఅమ్మవారిఆలయలలో సుప్రభాత సేవ అనం తరం స్వామివారికి ప్రాతఃకాల పూజ నిర్వహించిన ఆలయ అర్చకుల ఉత్సవ మూర్తులనుపల్లకిసేవలోప్రతిష్టించినఅనంతరం భక్తులకు ఉత్తర ద్వారదర్శనం కల్పించారు. రంగురంగులపూలతోఅలంకరించినఆలయాలు తెల్లవారు జాము నుంచేవైష్ణవాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. గోవిందనామస్మరణతో దేవాలయాలు మారుమోగాయి. దీంతో ఆ ప్రాంతాల్లో ఆధ్యాత్మికసందడి కని పిం చింది. ఉదయంనుంచేభక్తులుఆలయాలకు పోటెత్తి స్వామివారిని దర్శిం చుకునిపునీతులయ్యారు. ఈసందర్భంగా స్వామివారికిప్రత్యేక అభిషేకాలు, పూజలునిర్వహించారు. ఆలయాలలోఅన్నదాన,సాంస్కృతికకార్యక్రమాలు భక్తు లనుఆకట్టుకున్నాయి. ఎస్సైప్రతాప్ఆలయాలవద్దబందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఏకాదశికి భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు




**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మంగళవారం వైకుంఠ ఏకాదశి పండుగ సందర్భంగా మల్లయ్య కొండ శివాలయం లో వేలాదిగా భక్తులు తరలివెళ్లి స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు అభిషేకాలు నిర్వహించారు, అదేవిధంగా కోసువారిపల్లె శ్రీ లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర ఆలయంలో టిటిడి ఆధ్వర్యంలో జరిగిన వైకుంఠ ఏకాదశికి భక్తులు పోటెత్తారు. వెంకటేశ్వర స్వామికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కుక్కరాజుపల్లిశ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయం, తంబళ్లపల్లె రామాలయం, శివాలయం,సాయిబాబా ఆలయాలతో పాటు గ్రామీణ ప్రాంతాలలో వెలసిన రామాలయాలలో స్థానిక ప్రజలు భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా పూజలు నిర్వహించి పలు సాంస్కృతిక కార్యక్రమాల తోపాటు చెక్కభజనలు, కోలాటాలు, శ్రీరామ కీర్తనలు ఆలపించారు.

## చెన్నకేశవ స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు

– స్వామివారి దర్శనానికి పోటెత్తిన భక్తులు

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** పట్టణంలోని చెన్నకేశవ స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు మంగళవారం వైభవంగా జరిగాయి. ఇందులో భాగంగా స్వామివారి దర్శనానికి ఉదయం నుండే భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా చెన్నకేశవ స్వామి ఆలయ పూజారి చెన్నకేశవులు,చెన్నకేశవ స్వామిని వారికి ప్రత్యేక విశేష పూజలు నిర్వహించి,భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తర ద్వార దర్శనం ఎంతో శుభప్రదం అన్నారు. ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించు కుంటే ఎంతో పుణ్యం లభిస్తుందన్నారు. ఆ స్వామి వారి కృపాకటాక్షాలతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.



# అనారోగ్యంతో మృతి చెందిన మాజీ ఎమ్మెల్యే గుంటి ప్రసాద్



నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు



**చిట్వేలి మేజర్‌న్యూస్** : చిట్వేలి లో ఆ కుటుం బానికి ప్రత్యేక అనుబంధం ప్రజలతో ముడి పడి ఉంది. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గుంటి వెంకటేశ్వర ప్రసాద్, అనారోగ్యంతో కన్నుమూశారు. తిరుపతి ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళ వారం మధ్యాహ్నం మృతి చెందారు. ఆయనకు వైఎస్ కుటుంబంతో కూడా సన్నిహితం ఉంది దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి, గుంటి కుటుంబంతో సన్నిహితం ఎక్కువగా ఉండేది రైల్వే కోడూ రూ ఎమ్మెల్యేగా వైయస్ రాజశేఖర్ రెడ్డి ,ఆశీస్సులతో గుంటి ప్రసాద్, ఎమ్మెల్యేగా గెలుపొందారు. కొద్దికాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సన్నిహితులతో విషయాలను పంచుకునే వాడు. మరణ వార్త వినగానే వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రైల్వే కోడూరు, నియోజకవర్గ వైయస్సార్సీపీ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు, వైయస్సార్సిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మలిశెట్టి వెంకటరమణ, వైసిపి మండల కన్వీనర్ చెవి శ్రీనివాసులు రెడ్డి, ఓబులవారిపల్లి వైసీపీ మండల కన్వీనర్ సాయి కిషోర్ రెడ్డి, రైల్వే కోడూర్ ఉపసర్పంచ్ తోట శివ సాయి, శంకర్ రెడ్డి, రమణారెడ్డి, నాయకులతో కలిసి చిట్వేలి లోని ఒంటి ప్రసాద్ గృహానికి చేరుకొని భౌతిక యానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొరముట్ల శ్రీనివాసులు ,మాట్లాడుతూ మంచి మనసున్న నాయకున్ని కోల్పోయామన్నారు. డాక్టర్ గా ఆయన అందించిన సేవలు ప్రజల మనసుల్లో నిలిచిపోయాయన్నారు. వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని కుటు ంబానికి ఆ భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ఆయన కోరారు. నివాళులర్పించిన వారిలో వైసిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేద రెడ్డి నిరుద్యోగుల కోసం ఉచిత శిక్షణ,భోజన వసతి



- ఉచిత శిక్షణ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు
- ఆర్సీడీఎస్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఎర్రగుంట్ల పద్మప్రియా రెడ్డి వెల్లడి
- మాజీమంత్రి ఆర్.కే.రోజాని కలిస రెడ్ల ఆత్మీయ సమావేశంపై చర్చ

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఎర్రగుంట్ల పద్మ ప్రియా రెడ్డి,మాజీ మంత్రి వైఎస్ఆర్సిపి మహిళా నాయకులు ఆర్.కే. రోజా రెడ్డిని తిరుపతిలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా మదనపల్లిలో త్వరలో ప్రారంభం చేయనున్న పేద రెడ్డి విద్యార్థుల కోసం ఉచిత వసతి,ఉచిత భోజనంతో పాటు, ఎస్సై,కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ, కంప్యూటర్ ట్రైనింగ్,స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు తదితర అంశాల గురించి ఆమెకు సమ గ్రంగా వివరించడం జరిగింది. అలాగే తిరుపతిలో త్వరలోజరుగబోయే అతి భారీ రెడ్ల ఆత్మీయ కల యిక మీటింగ్ నిర్వహణ ప్రణాళికల గురించి కూడావివరించారు. దీనిపైరోజారెడ్డి సానుకూలంగా స్పందిస్తూ పేద రెడ్డి విద్యార్థుల విద్యా,ఉపాధి, సామాజిక అభివృద్ధి లక్ష్యంగా చేపడుతున్న సమగ్ర కార్యక్రమాలకుతమపూర్తిసహకారం అంది స్తామని హామీఇవ్వడం హర్షణీయమన్నారు. రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్రస్థాయిలోనే కాకుండా ఇతరరాష్ట్రాల్లోకూడా మంచి పేరు, ప్రఖ్యాతలు సం పాదిస్తూ,సామాన్యరెడ్లకు న్యాయం చేయడం, విద్య,ఉపాధి,సామాజిక,ఆర్థికఅభివృద్ధి దిశగా నిరం తరంగా కృషి చేస్తోందని ఆమె స్పష్టం చేశారు.

# మదనపల్లె జిల్లాను సాకారం చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే

- జిల్లా ఉద్యమంలో ప్రజాసంఘాలు,వామపక్ష పార్టీల పోరాటం మరువలేం
- టిడిపి సీనియర్ నాయకులు ఆర్.జె వెంకటేష్ స్పష్టం



**నిమ్మనపల్లె,మేజర్ న్యూస్** : మదనపల్లె జిల్లాను సాకారం చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని, జిల్లా ఉద్యమంలో ప్రజాసంఘాలు,వామపక్ష పార్టీల నాయకుల పోరాటం మరువలేమని టిడిపి సీని యర్ నాయకులు,మాజీ రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె వెంకటేష్ పేర్కొన్నారు. మదనపల్లి జిల్లాకు ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలపడంతో మంగళవారం నిమ్మనపల్లి మండల కేంద్రంలో కూటమి నాయకులు బాణసంచా పేల్చి,మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు చేసుకు న్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం జిల్లాల పునర్విభజన సమయంలో జిల్లాకికావాల్సిన అన్ని అర్హతలు ఉన్న మదనపల్లెను కాకుండా రాయచోటిని జిల్లా కేంద్రం చేసి ఇక్కడి ప్రాంతప్రజల మనోభావాలను దెబ్బతీసిం దన్నారు. అప్పట్లో మదనపల్లి జిల్లా కోసం ప్రజా సంఘాల నాయకులైన పీటీఎం శివప్రసాద్,బి.ఎస్.పి బండెల గౌతమ్,బహుజన సేన శ్రీ చందు,డాక్టర్ యమలా సుదర్శనం, సిపిఐ,సిపిఎం,టిడిపి, బీజేపి, జనసేన,కాంగ్రెస్,స్వచ్ఛంద సేవా సంస్థలు జిల్లా సాధన సమితిగా ఏర్పడి సుమారు 600 రోజు లకుపైగా నిరసనలు తెలిపారన్నారు. ఇందుకుగాను తనతో పాటు జిల్లా సాధన సమితి నాయకులపై తప్పుడు కేసులు నమోదు చేశారన్నారు. అయి నప్పటికీ జిల్లా సాధనకు వెనుకడుగు వేయలేదని వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామ న్నారు. అదేవిధంగా ప్రస్తుత పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మదనపల్లి,పుంగనూరు, పీలేరు,తంబళ్లపల్లి నియోజకవర్గాలలో పర్యటించి సభలను నిర్వహించి మదనపల్లి జిల్లా ఆవశ్యకతను ప్రజలకు వివరించారన్నారు. మదనపల్లి జిల్లా సాధనలో ఆయన కృషి ఎంతో ఉందన్నారు. అదేవిధంగా మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా అసెంబ్లీలో జిల్లా కోసం తన గళం వినిపించి అందరి ప్రశంసలు అందుకున్నారని కొనియా డారు. మదనపల్లి జిల్లా సాధనలో భాగ స్వాములైన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు తెలియ జేస్తున్నామన్నారు. ఇదే స్ఫూర్తితో పనిచేసి మదన పల్లి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిద్దామని ఆయన పిలుపునిచ్చారు. మదనపల్లి జిల్లా ఏర్పాటుతో నూతన సంవత్సర కానుక అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ బాబు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తదితరులకు ఈ ప్రాంత ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్ర మంలోనిమ్మనపల్లెమండల పార్టీ అధ్యక్షులు రమణ, రాజన్న,శ్రీపతి రెడ్డి,మునిరత్న,మాజీ సర్పంచ్ రఫీ,రమణ,లక్ష్మన్న, మల్లికార్జున, కొండప్ప, వేణుగోపాల్,రెడ్డెప్ప రెడ్డి,మహేష్ రెడ్డి కూటమి పార్టీల నాయకుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# మురుగేషన్ పిచ్చిముత్తు ఓ మహోన్నత వ్యక్తి

▪ చైతన్య సంస్థలో ఘనంగా ఆయన సంస్మరణ సభ ▪ హాజరైన ఫోర్డ్ సంస్థ వ్యవస్థాపకురాలు జిల్లా లలితమ్మ



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్ తండ్రి స్వర్గీయ మురుగేషన్ పిచ్చి ముత్తు 33వ సంవత్సర సభకు ప్రత్యేక అతిథిగా ఫోర్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకురాలు లలితమ్మ హాజరయ్యారు.సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ.కవితా రాణి మాట్లాడుతూ మురుగేషన్ పిచ్చి ముత్తుగా ఒక అనాథగా,వీధి బాలుడుగా,వారాల అబ్బాయిగా జీవనం గడుపుతూ పట్టుదలతో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ వరకు చదువుకొని శ్రీశైలండ్యాంలో విధులు నిర్వహిస్తూ రిటైర్మెంట్ తర్వాత ఏపీలోని సిటిఎంకి వచ్చి జీవనం గడిపారు.తన తండ్రి పడిన కష్టాలు సమాజంలో ఎంతోమంది పిల్లలు అనుభవిస్తుంటారని గ్రహించి, 2002లో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థను స్థాపించి గ్రామీణ ప్రాంతాల్లో విద్యా వైద్యం ఆరోగ్యం పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు కల్పిస్తూ అక్కడ నిరాధారణ గురైన పిల్లలకు విద్యాసామాగ్రిని అందిస్తూ పిల్లల కోరిక మేరకు 2009 జనవరి 17న చైతన్య అనాథాశ్రమం మరియు పునరావాస కేంద్రం తో కేవలం ఐదు మంది పిల్లలతో ఏర్పాటు చేయబడి నేడు 90 మంది నిరాధారణకు గురైన పిల్లలతో కేవలం దాతల సహకారంతో సమాజంలో ఒక నమ్మకమైన స్థానంని ఏర్పాటు చేసుకుని సేవా కార్యక్రమాలు చేయడమే కాకుండా 2016లో తండ్రి జ్ఞాపకార్థం ముత్తు ఇంగ్లీష్ మీడియంను స్థాపించి ఉచితంగా నిరాధారణకు గురైన పిల్లలకు కార్పొరేట్ విద్యను అందించడమే కాకుండా 2020 సంవత్సరంలో ఆనంద వృద్ధాశ్రమం ద్వారా నిరాధారణకు గురైన వృద్ధులకు ఆశ్రయం కలిగించి వారి చివరి దశ మొదలు అంతిమ సంస్కారాల వరకు అన్నీ తానే చేయడమే కాకుండా నిరాధారణకు గురైన బాలికలకు వివాహం చేయించి పుట్టింటి అండ కల్పిస్తున్నది మన చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ అన్నారు.అంతేకాకుండా ఇప్పటి వరకు 465 మంది నిరాధారణకు గురైన పిల్లలను చదివించి వృత్తిరీత్యా విద్య నేర్పించి స్వశక్తితో జీవించడానికి కారణమైంది మన చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ.దానికి స్ఫూర్తిదాయకం మన మురిగేషన్ పిచ్చి ముత్తు అని తెలియజేశారు.చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జి.సుబ్రహ్మణ్యం బాబు మాట్లాడుతూ 2002 నుండి నేటి వరకు కేవలం విధాత లాంటి దాతల సహకారంతోనే సంస్థ నడపబడుతుం దన్నారు.సమాజంలోని పెద్దల సహకారం మరింత అందించగలిగితే సొంత భవనంలోకి వెళ్లి మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి వీలవుతుందని,చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ గురించి ప్రతి ఒక్కరూ సమాజంలో తెలియజేయడమే కాకుండా సొంత భవనానికి కావాల్సిన నిధులు సమకూరడానికి సహాయపడగలరని తెలియ జేశారు.ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఫోర్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకురాలు లలితమ్మ మేడం మాట్లాడుతూ కీర్తిశేషులు మురుగేషన్ పిచ్చి ముత్తు జీవితం నేటి యువతకు ఆదర్శమని ఆయనను స్ఫూర్తిగా తీసుకొని పిల్లలందరూ కష్టాల నుంచి ఎలా బయటపడగలము అది కేవలం విద్య ద్వారానే అని తెలుసుకోవాలన్నారు.ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని తండ్రి అడుగుజాడల్లో నడుస్తున్న కుమారుడు ఎంపీ ఆనందం స్వచ్ఛంద సేవా సంస్థలపై కాకుండా సమాజానికి కూడా ఆదర్శ దాయకమన్నారు. 90 మంది నిరాదరణకు గురైన పిల్లలు,పదిమంది నిరాధారణకు గురైన వృద్ధులు అంతేకాకుండా పనిచేసే సిబ్బంది వీరందరికీ కూడా కేవలం దాతల సహకారంతో ఇంత పెద్ద సంస్థను నడపడం చిన్న విషయం కాదని ఈ సంస్థకు మున్ముందు మరెన్నో సహాయ,సహకారాలు అందేలా తనవంతు కృషి చేస్తానని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలు ఆశ్రయం పొందుతున్న చిన్నారులు ముత్తుజీవిత చరిత్ర గురించి తెలియజేస్తూ



పాటల ద్వారా శ్రోతలను అలరించారు.అనంతరం చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ మరియు ఫోర్డ్ స్వచ్ఛందసేవాసంస్థలలితమ్మ,వారి బృందము మొదలి యార్ సంఘం అధ్యక్షులు నాగ,ముత్తు ఆంగ్ల మధ్య పాఠశాల ఉపాధ్యాయులు,ఆనంద వృద్ధాశ్రమ వృద్ధులు మురుగేషన్ పిచ్చి ముత్తు చిత్రపటానికి ఘన నివాళు లర్పించారు.చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలోని చిన్నా రులకు మరియు ఆనంద వృద్ధాశ్రమంలోని వృద్ధులకు బెడ్ షీట్లు మరియు స్వెటర్లను బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ మరియు ప్రత్యేక అతిథి పోర్డ్ లలితమ్మ అందించారు.ఫోర్డ్ లలితమ్మను శాలువాతో సత్కరించి సంస్థ జ్ఞాపకను అందజేశారు.ఈ కార్యక్రమంలో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్,పోర్ట్ స్వచ్ఛంద సేవా సంస్థ సుభాషిణి,సిబ్బంది,ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు,ఆనంద వృద్ధాశ్రమం వృద్ధులు సిబ్బంది వివేకానంద ఆశయం ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ ఇంద్ర,మొదలియార్ అధ్యక్షులు నాగ,రిటైర్డ్ టీచర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట మండలాన్ని కడప జిల్లాలోని కొనసాగించిన కూటమి నాయకులకు క్షీరాభిషేకం

ఒంటిమిట్ట తెలుగు తమ్ముళ్లు టిడిపి మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి



**ఒంటిమిట్ట ,మేజర్‌న్యూస్ :** మంగళవారం సాయంత్రం ఒంటిమిట్టలోని కోదండ రామాల యంలోని మాల ఓబన్న మంటపం దగ్గర ఒంటిమిట్ట మండలాన్ని కడప జిల్లాలో కొనసాగించినందుకు మాల ఓబన్న మండపం దగ్గర101కొబ్బరికాయలు రామయ్యకు మొక్కుబడి తెచ్చు కున్నారు. రాజంపేట నియోజకవర్గం ఇంచార్జ్ జగన్మో హన్ రాజు చొరవతో ఒంటిమిట్ట చొరవతోమండలాన్ని కడప జిల్లాలో కలపడం హర్షినియం అని ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి హర్షం వ్యక్తం గజ్జల నరసింహారెడ్డి చేశారు. కోదండ రామాలయం దగ్గర ముఖ్యమంత్రి చంద్రబాబు కి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు అలాగే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి పాలాభిషేకం చేసి వాన సంచాలు పేల్చి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది పాల్గొని జైశ్రీరామ్ అనే నినాదంతో మారు మోగిపోయింది ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు గజన నరసింహారెడ్డి జెడ్పిటిసి ముద్దు కృష్ణారెడ్డి. తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఆలూరు వెంకటసుబ్బయ్య. క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మ కుంట్ల ఈశ్వరయ్య. టిడిపి కోఆర్డినేటర్ కట్ట సుబ్బ రాయుడు. క్లాస్ వన్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఎస్ వి రమణ.జిల్లా మత్స్యసంఘండైరెక్టర్ గుడి వెం కటరమణ. చింతరాజుపల్లి టిడిపి సీనియర్





నాయకుడు బొడ్డే వెంకటరమణ. మాజీ సర్పంచ్ హరి. టిడిపి సీనియర్ నాయకుడు రోశయ్య. టిడిపి సీనియర్ నాయకుడు మల్లేష్ యాదవ్. టిడిపి మాజీప్రధానకార్యదర్శిబొబ్బిలి రాయుడు. టిడిపి సీనియర్ నాయకుడు పాటయ్య. టిడిపి సీనియర్ నాయకుడు లాయర్ రాందాస్. బిజెపి సీనియర్ నాయకుడు పాటూరి గంగిరెడ్డి. టిడిపి సీనియర్ నాయకుడు కత్తి అయ్యవరయ్య. కత్తి చంద్ర. మడ్డపంపల్లి ఎంపిటిసి. సుంకేసుల భాష. తెలుగుదేశంపార్టీసీనియర్‌నాయకుడుమీనిగా వెంకట రమణ. మాజీ ఎంపిటిసి నరసింహ. మైనార్టీ అధ్యక్షుడు గఫూర్.ఉపసర్పంచ్‌నాగరాజు. బ్యాంకు వెంకటసుబ్బయ్య. తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న బంగారాన్ని అప్పగింత

– పోలీసులను అభినందించిన డీఎస్పీ మహేంద్ర



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్లకు చెందిన ఏ.రవికుమార్, భార్య సుజాత బెంగళూరులో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తూ ఉన్నారు.బెంగళూరు నుంచి ఓ పెళ్లి కోసం పోరుమామిళ్ల వెళుతూ 27వ తేదీ సాయిరాం మెస్‌లో బంగారంతో కూడిన బ్యాగును మర్చిపోయి వెళ్ళిపోయారు.దానిపై వచ్చిన ఫిర్యాదు మేరకు డీఎస్పీ మహేంద్ర ఉత్తర్వులతో సిఐ రఫీ ఆదేశాల మేరకు విచారించి ఆ బ్యాగు 80 ఏళ్ల వృద్ధుడికి దొరికిందని తెలుసుకుని అతని వద్ద నుంచి బ్యాగును సేకరించి రవి కుమార్ దంపతులకు అప్పగించడం జరిగింది.పోగొట్టుకున్న సుమారు 80 గ్రాములు బంగారం తమకు అప్పగించిన పోలీసులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. కేసును త్వరత గతిన చేధించిన సిబ్బందిని డిఎస్పి అభినందించారు.

# మదనపల్లి జిల్లాకు మదనపల్లె పేరునే కొనసాగించాలి

▪ చరిత్రను చెరపొద్దు మదనపల్లె జిల్లా పేరు మార్చొద్దు ▪ మదనపల్లికి సమస్య వస్తే ముందుండేది బీఎస్పీనే ▪ బీఎస్పీ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** చరిత్రను చెరపొద్దు మదనపల్లె జిల్లా పేరు మార్చొద్దని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.మంగళవారం సొసైటీ కాలనీలోని బీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ ఆమోదంతో మదనపల్లిని జిల్లా కేంద్రంగా చేస్తూ అన్నమయ్య జిల్లాగా ప్రకటించడాన్ని ఒక వైపు హర్షిస్తూ మదనపల్లి జిల్లాగా పేరు ప్రకటిం చకపోవడం బాధాకరమన్నారు.రాయచోటిని మదన పల్లిలోకలుపుతూరైల్వేకోడూరును తిరుపతిలో రాజంపేట ను కడపలో కలుపుతూ ఒక నిర్ణయం తీసుకున్నది.ఈ అంశం పట్ల బహుజన్ సమాజ్ పార్టీ రెండు రకాలుగా ఈ నిర్ణయాన్ని చూడడం జరుగుతుందన్నారు.ఒకటైతె రైల్వే కోడూరును తిరుపతిలో కలపడం,రాజంపేటని కడపలో కలపడం కూడా ధర్మం రాయచోటిని మదనపల్లిలో కలపడం చాలా మంచి పరిణామం ఈ సందర్భంగా



రాయచోటి ప్రజలకు మదనపల్లి ప్రజల తరపున మనస్ఫూర్తిగా సాదర స్వాగతం పలుతున్నామ న్నారు.ఎన్నోగొప్ప కీర్తనలు అందించిన అన్నమయ్య ఒక మహనీయుడు ఆయన తాళ్లపాకకు సంబంధించిన వ్యక్తి కనుక రాయిచోటికి అన్నమయ్య జిల్లాగా పేరు పెట్టడం జరిగింది.మహనీయుల పేర్లు జిల్లాలకు పెట్టడం ఒక మంచి సాంప్రదాయమే,అన్నమయ్యను ప్రాంతానికి పరిమితం చేయలేం ఆయన మహనీయుడు అన్నమయ్య తాళ్లపాకలో జన్మించారు.కనుక ప్రస్తుతం తాళ్లపాక రాజంపేట నియోజకవర్గం కడపలో కలుస్తున్నది కనుక కడప జిల్లాకు అన్నమయ్య కడప జిల్లాగాను లేకపోతే అన్నమయ్య వైఎస్‌ఆర్ కడప జిల్లాగా పేరు పెట్టినా తమకి అభ్యంతరం లేదన్నారు.కానీ ఎట్టి పరిస్థితుల్లోనూ ఘన చరిత్ర కలిగిన మదనపల్లిని మదనపల్లి జిల్లాగానే ప్రకటించాలని డిమాండ్ చేశారు.మదనపల్లి జిల్లా కావాలని ఎన్నో పోరాటాలు,ఉద్యమాలు,ధర్నాలు,నిరాహార దీక్షలు చేసి ఎన్నో కేసులను కూడా ఇప్పటికీ బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు ఎదుర్కొంటున్నారు.ఎంతో గొప్ప ఘన చరిత్ర కలిగినటువంటి మదనపల్లి జిల్లాగానే పేరు పెట్టాలని మదనపల్లి ప్రాంత ప్రజల మనోభావాలకు సంబంధించిన విషయంగా పరగణించాలని చెప్పారు. అదేవిధంగా గత ప్రభుత్వంలో బిటి కళాశాలను యూని వర్సిటీ చేయాలని ఎన్నో పోరాటాలు చేశామని ఆ సంద ర్భంగా కేసులు నమోదయ్యాయన్నారు.చివరికి ప్రభుత్వం బిటి కళాశాలను యూనివర్సిటీగా ప్రకటించామని సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేస్తే ఆ సన్మాన కార్యక్రమానికి తానుగానీ,మాపార్టీనాయకులకు ఎవరు వెళ్లలేదన్నారు. అందులో ఎక్కడ బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు పాల్గొనలేదన్నారు.మదనపల్లి జిల్లా అయిన సందర్భంగా ఎన్నో కార్యక్రమాలు జరిగాయని,అప్పుడు కూడా ఎక్కడ బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు సన్మానాలకు వెళ్ళ లేదు,కానీచాలామందిపాలాభిషేకాలుసన్మాన కార్యక్రమా లు చేయించుకున్నారన్నారు.అప్పుడు కూడా బహుజన్ సమాజ్ పార్టీ ఎక్కడ కనిపించలేదని,కానీ మదనపల్లికి ఎక్కడ సమస్య వచ్చినా ముందు నిలబడే పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ అని తెలియజేశారు.కావున మదనపల్లి పేరుతో ఉన్నటువంటి అనుబంధాన్ని మరియు మదనపల్లి ప్రాంత ప్రజల మనోభావాలను పరిగణలోకి తీసుకొని అన్నమయ్య జిల్లా పేరును మదనపల్లి జిల్లాగా ప్రకటిం చాలని,ఈ మేరకు బహుజన్ సమాజ్ పార్టీ మదనపల్లి ఆధ్వర్యంలో రేపు అనగా బుధవారం మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన దీక్ష చేపడతామని తెలి యజేశారు. ఈకార్యక్రమంలోబిఎస్పి జిల్లా అధ్యక్షులు మిద్దే పల్లిబాలాజీ,ఇతరనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుటుంబాలకు రక్షణ.. డాడీస్ రోడ్డు యాప్ స్టిక్కర్స్

▪ డాడీస్ రోడ్డు యాప్‌తో ఎన్నో ప్రయోజనాలు ▪ నియోజకవర్గ డిస్ట్రిబ్యూటర్ గౌనిపురం పెంచల్ రాజు

**రాజంపేట, మేజర్‌న్యూస్:** డాడీస్ రోడ్ క్యూఆర్ కోడ్ స్టిక్కర్ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి రక్షణ కవచంలా పనిచేస్తుందని, వాహనానికి, నడిపే వ్యక్తికి డాడీస్ రోడ్ స్టిక్కర్ భద్రత ఇస్తుందని రాజంపేట నియోజకవర్గ డిస్ట్రిబ్యూటర్ గౌనిపురం పెంచల్ రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉరుకులు, పరుగులు జీవితంలో అకస్మాత్తుగా ఎక్కడైనా ప్రమాదాలు జరిగినప్పుడు క్యూఆర్ కోడ్ వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయన్నారు, ప్రజలందరూ ఈ యాప్ ను మీ ఫోన్లలో డౌన్లోడ్ చేసుకొని సద్వినియోగపరుచుకోవాలని కోరారు. డాడీస్ రోడ్డు యాప్ వల్ల కలిగే ప్రయోజనాలు ఉన్నాయి అని తెలియజేశారు. వాహనాలు నడిపే వారికి డాడీస్ రోడ్ యాప్ స్టిక్కర్ ఎలా ఉపయోగపడుతుందో వివరించారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి డాడీస్ రోడ్ స్టిక్కర్ రక్షణ కవచంలా పనిచేస్తుందని తెలిపారు. వాహనాలకు "డాడీస్ రోడ్ యాప్" క్యూఆర్ కోడ్



స్టిక్కర్‌వేసుకోవడంవల్లఎనిమిది రకాల ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. ప్రమాద సందేశం, రక్తనిధి,పార్కింగ్‌సమస్య, పత్రములు భద్రపరచుట, రిమైండర్లు, లాక్ హెచ్చరిక, టోయింగ్ హెచ్చరిక, లాంటి ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్న మనిషి ప్రాణాలు కాపాడటమే "డాడీస్‌రోడ్ యాప్" ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో ప్రాణాపాయ స్థితి నుంచి మనల్ని మనం కాపాడుకునేందుకు డాడీస్ రోడ్ క్యూఆర్ కోడ్ స్టిక్కర్ ఎంతో ఉ పయోగ పడుతుందని,ఈయాప్‌ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవడం ద్వారా ప్రమాదం జరిగిన వెంటనే బంధువులకు సమాచారం అందజేస్తుందని తెలిపారు. ఈ యాప్ ద్వారా బ్లడ్ అవసరం, వైద్య సేవలు, వాహనాలు రాంగ్‌పార్కింగ్‌చేసినా..అలర్ట్ మెసేజ్ వస్తుందన్నారు. అనుకోని ప్రమాదాల బారి నుండి మనల్ని మనం కాపాడుకునేందుకు డాడీస్ రోడ్ యాప్ క్యూఆర్ స్టిక్కర్ చాలా అవసరమని అన్నారు. ప్రతీ వాహనదారునికి దాడీస్ రోడ్ క్యూ ఆర్ స్టిక్కర్ రక్షణకవచంలాపనిచేస్తుందనిఅన్నారు. రాజంపేట నియోజకవర్గ ప్రజలందరూ వాహనాలు కలిగిన ప్రతీ ఒక్కరు తమ వంతు బాధ్యతగా డాడీస్ రోడ్ క్యూఅర్‌స్టిక్కర్‌ను ఉపయోగించుకోవాలని కోరారు.

# తిరుమల పాదయాత్రకు కదిలిన పసుపు దండు



గోవింద నామస్మరణంతో మార్మోగిన సుండుపల్లి

**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** తిరుమలలో వెలసిన ప్రత్యక్ష దైవమైన ఏడుకొండల వెంకటేశ్వర స్వామి దర్శనం లో భాగంగా సుండుపల్లి మండలానికి చెందిన గోవిందుని మాలాధారణ పసుపు దండు తిరుమల 17వ మహా పాదయాత్రకు తరలి వెళ్ళింది గోవింద మాల ధారణ వ్రత దీక్ష ఆచరించిన భక్తులకు సోమవారం రాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకు గురు స్వాములు వెంకటేశ్వర స్వామికి ముడుపులు కట్టారు అనంతరం మంగళవారం ఉదయం శివాలయం నుంచి మంగళ వాయిద్యాలు గోవింద నామ స్మరణాలు శివాలయ అర్చక స్వామి హరికృష్ణ శర్మ కర్పూర హారతిల మధ్య వెంకటేశ్వర స్వామి చిత్రపటంతో మండల కేంద్రమైన సుండుపల్లెలో పసుపు మై ఊరేగింపునిర్వహించారుఊరేగింపులో వైశ్య బజార్లోనివాసవికన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం బైరాగుట్ట అభయ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు పాదయాత్ర ఊరేగింపులో అడుగున ఇళ్ళ ముందు దుకాణాల ముందు స్వామివారి చిత్రపటానికి కర్పూర నిరాజనం పట్టి దిష్టిటెంకాయలుకొడుతూవేలాది మంది ఊరేగింపులో పాదయాత్రకు సంఘీభావం తెలిపారు పాదయాత్రమూడురోజులు దాతలు అల్పాహారం



భోజన వసతి కల్పించారు పాదయాత్ర దారి పొడవున మండలంలోని ప్రతి గ్రామంలో బిస్కెట్లు పండ్లు నీళ్ల ప్యాకెట్లు భక్తులకు పంపిణీ చేశారు మొదటిరోజు రాత్రి ఎర్రా వారి పాలెం మండలం ఎలమందకుచేరుకొనిఅక్కడవిశ్రాంతి తీసుకున్నారు

# ప్రభుత్వం నిర్ణయంపై అంతగాని ఆనంద కేళి

▪ కృతజ్ఞత ర్యాలీలో ఆటపాటలతో అలరింపు ▪ రైల్వే కోడూరు ప్రజలకు మంచి రోజులు వచ్చాయి
▪ ఆ ఆనందంతోనే డాన్సులు ▪ టిడిపి రాష్ట్ర సంస్కృతి విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహం ప్రసాద్



**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని తిరుపతి జిల్లాలో కలపడం పట్ల రైల్వేకోడూరులో జరిగిన కృతజ్ఞతా ర్యాలీలో రాష్ట్ర సాంస్కృతిక టిడిపి అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ తన ఆనందాన్ని ఆటపాటలతో వ్యక్తపరిచారు. కూటమి నాయకులు జేపీసీ నాయకులు ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రమైన రైల్వేకోడూరులో పెద్ద ఎత్తున జనసంద్రంగా మారిన కృతజ్ఞత ర్యాలీలో చెక్క భజనలతో ఆటపాటలతో పంత గాని అలరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే కోడూరు చాలా సంవత్సరాలుగా వెనకబడి ఉందని, ఈ నియోజకవర్గాన్ని అడ్డాగా చేసుకొని ఎంతోమంది నాయకులు బాగుపడ్డారు కానీ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన పాపాన పోలేదని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ఆ వెంకటేశ్వర స్వామి సన్నిధికి రైల్వే కోడూరు చేర్చి





కూటమి ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యమని, రైల్వే కోడూరు క మంచి రోజులు వచ్చాయని ప్రభుత్వం నిర్ణయం తెలియజేసిందని, ఇక్కడి ప్రజలు వారి కోరిక మేరకు ప్రభుత్వం తిరుపతిలో కలపడం పట్ల తమకు భవిష్యత్తుపై నమ్మకం కలిగిందని, తిరుపతి జిల్లాలో ఉండడం వలన ఉద్యోగ అవకాశాలతో పాటు అభివృద్ధి కూడా రైల్వే కోడూరులో ఉంటుందని,ఎందుకుసహకరించిన రాష్ట్ర ప్రభుత్వ పెద్దలకు ఇతర నాయకులకు జేపీసీ నాయకులకు కూటమి నాయకులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, వైసీపీ ప్రభుత్వంలో జరిగిన విభజనని తాను వ్యతిరేకిస్తూ 2022లోనే రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని తిరుపతిలో కలపాలని డిమాండ్‌చేయడంజరిగిందని,ఇప్పుడు ఆ డిమాండ్ నెరవేరడం పట్ల చాలా ఆనందంగా ఉందని, ఆ ఆనందంతోనే తన ఆటపాటలతో ప్రజలకు ఆనందాన్ని వ్యక్తపరిచానని ఆయన తెలియజేశారు.

## వరదరాజు స్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శన

అన్ని ఏర్పాట్లు చేసిన ఆలయ నిర్వాహకులు



**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని పాత చిట్వేలి నడిబొడ్డున వెలసిన వరదరాజుల స్వామి, ఆలయం వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేశారు. మంగళవారం, తెల్లవారుజామున నుండి శ్రీదేవి భూదేవి సమేత వరదరాజుల స్వామి, దివ్యదర్శన భాగ్యాన్ని ఉత్తర ద్వారం ద్వారా భక్తులు దర్శించు కున్నారు. ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రధానఅర్చకులుసతీష్‌శర్మ, ఉత్సవ మూర్తులకు ప్రత్యేక అలంకారాలు నిర్వహించారు. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని ఆలయంలో హరినామం మారు మ్రోగింది. సాయంత్రం ఉంజల మండపంలోప్రత్యేకఅలంకారంలోభక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయానికి విచ్చేసే భక్తులకు తీర్థప్రసాదాల వినియోగాన్ని ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేశారు.



## నేటి దినపత్రిక సూర్య ప్రత్యేక క్యాలెండర్ ఆవిష్కరించిన చప్పిడి సోదరులు



**సుండుపల్లె మేజర్ న్యూస్ :** సుండుపల్లి మండల కేంద్రంలోని చప్పిడి సోదరులనివాసంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి చప్పిడి మహేష్ నాయుడు, టిడిపి మండలఅధ్యక్షులు చప్పడి రమేష్ నాయుడు లు నేటి సూర్య దినపత్రిక ప్రత్యేక క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల సూర్య దినపత్రిక రిపోర్టర్ సాంబ, బాగంపల్లి యూసుఫ్, మహేష్ వర్మ, నాగేంద్ర పాల్గొన్నారు

## మండల స్థాయి వాలీబాల్ పోటీలు

**నందలూరు మేజర్ న్యూస్:** స్వర్ణంధ్రా మదర్ ల్యాండ్ విక్టరీ స్పోర్ట్ గ్రూప్ ఆధ్వర్యంలో 27 వ వార్షికోత్సవము సందర్భంగా మంగళ వారం సీనియర్ విభాగం (బాలురు) లో వాలీబాల్ టోర్నమెంట్ మండల టిడిపి నాయకుల ఆధ్వర్యంలో జరిగాయి. మిడత గా వారు జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు జంగం శెట్టి సుబ్బయ్య, సింగల్ విండో అధ్యక్షుడు పసుపులేటీ ప్రవీణ్ కుమార్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ , లయన్స్ క్లబ్ కుర్ర మణి యాదవ్ , రాష్ట్ర ఉప కార్యదర్శి, బీసీ సెల్ తాటి సుబ్బారాయుడు , మండల కార్యదర్శి గొబ్బిల సుబ్బారాయుడు , టిడిపి యసి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు జ్యోతి శివ శంకర్ , సంస్థ అధ్యక్షులు %డ% స్పోట్ గ్రూప్ మాస్టర్, డైరెక్టర్ ఎం. అభిషేక్, పల్లె గ్రేష్మంత్ రెడ్డి, అరవింద్, ఎం. రంజిత్, ఎం.జస్వంత్,వి. అమృతరాజ్ పి. జయకుమార్, రూపేష్ చందు. ఆర్. అజయ్. పూర్వేష్.మునగ్గ సభ్యులు పాల్గొన్నారు



# ముఖ్యమంత్రికి చంద్రబాబు నాయుడుకి పాలాభిషేకం

### పాలాభిషేకం చేసిన చప్పిడి సోదరులు



**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండలాన్ని కడప జిల్లాలో కలపడాన్ని ఆనందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై హర్షిస్తూ టిడిపి రాష్ట్ర కార్యదర్శి చప్పిడి మహేష్ నాయుడు, టిడిపి మండల అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో ధన్యవాదాలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని, అలాగే కృతజ్ఞతలు తెలియజేస్తూ మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలి నందు కేకు ను కట్ చేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటానికి, శాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సుండుపల్లి మండలం కడప జిల్లాలో కలవడం వల్ల పరిపాలన సౌలభ్యం పెరుగుతుందని అభివృద్ధి మరింత వేగవంతమమ్మేతోందని పేర్కొన్నారు. అలాగే ప్రజల ఆకాంక్షలను గౌరవించి ఈ నిర్ణయం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోటిడిపిమండలప్రధాన కార్యదర్శి యూసుఫ్, సింగల్ విండో అధ్యక్షులు రామనాథరెడ్డి, గ్రామ అధ్యక్షులు ఫయాజ్, మాజీ మండల అధ్యక్షులు శివకుమార్ నాయుడు శివారెడ్డి, మండల సీనియర్ నాయకులు యూనియన్ భాష,చంద్రశేఖర్ రాజు, సదాశివరాజు, పాపరాజు,కామిని జనార్ధన, ఇస్మాయిల్, సిద్దయ్య, ప్రతాపరెడ్డి, మహిళ నాయకురాలు కల్పన, జనసేన పార్టీ నాయకురాలు వీర మహిళ రెడ్డి రాణి, బిజెపి నాయకులు జగదీశ్ స్వామి రమణ గౌడ్ మాజీ మండల అధ్యక్షులు నాగరాజ కుటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్టలో నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ

### టిడిపి మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి జడ్పిటిసి ముద్దు కృష్ణ రెడ్డి. ఎస్వి రమణ సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ



**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామి దేవాలయం వెనుక వైపు నేటి దినపత్రిక సూర్య 2026 క్యాలెండర్ను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, జడ్పిటిసి అద్దలూరు ముద్దుకృష్ణారెడ్డి క్లాస్ వన్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఎస్వి రమణ. చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఒంటిమిట్ట మండల టిడిపి నాయకులతో కలిసి సూర్య 2026 క్యాలెండర్ కు రిబ్బన్ కట్ చేసి, అందరికీ పంపిణీ చేశారు. అనంతరం గజ్జల నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుపోవడంలో సూర్య దినపత్రిక ప్రజల వైపు పోరాడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సా లా బాద్ బుజ్జి. బొడ్డే వెంకటరమణ. లాయర్ రాందాస్. చెరువు చైర్మన్ గంగిరెడ్డి. మీనిగా వెంకటరమణ. కత్తి ఐవరయ్య. రోశయ్య. బొబ్బిలి రాయుడు. టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఆలూరి వెంకట సుబ్బయ్య. జిల్లా మత్స్య సంఘం అధ్యక్షుడు గుడి వెంకటరమణ. రోశయ్య. చంద్రపాల్. సర్పంచ్ బి లక్ష్మీ నరసయ్య. సుంకేసుల భాష. మాజీ ఎంపిటిసి నరసింహ. గఫూర్. రవిశంకర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# భక్తులతో పోటెత్తిన వైష్ణవ ఆలయాలు..

### తెల్లవారు జాము నుండే భక్తుల తాకిడి - అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసిన అధికారులు - మండలం లోని అన్ని ఆలయాలకు భక్తుల తాకిడి



**నందలూరు మేజర్ న్యూస్:** ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా మండలంలోని భక్తులతో పోటెత్తిన వైష్ణవ ఆలయాలు. నందలూరు లోని ప్రముఖ పుణ్య క్షేత్రం అయిన శ్రీ సౌమ్య నాథ స్వామి ఆలయం నందు మంగళ వారం ముక్కోటి ఏకాదశి కావడంతో ఆలయ అధికారులు తెల్లవారు జామున నుండి స్వామి దర్శన సౌకర్యం భక్తులకు కల్పించడం జరిగింది. జిల్లా నలుమూలల నుండి కాకుండా రాష్ట్రం లోని అన్ని జిల్లా ల భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో స్వామి వారి దర్శనానికి రావడం జరిగింది. వేల సంఖ్యలో వచ్చిన భతులకు ఎక్కడ అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. కోరిన కోర్కెలు తీర్చే సౌమ్య నాథ స్వామి ఆలయంలో భక్తులు కిటకిటలాడారు. పోలీస్ శాఖ వారు భక్తులు క్యూ లైన్‌లో ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. స్వామి వారి దర్శనానికి ప్రముఖ నాయకులు జనసేన రాజంపేట పార్లమెంట్ సమన్వయ కర్త అతికారి కృష్ణ, జిల్లా ప్రచార కమిటీ కార్యవర్గ కార్యదర్శి గురివీ వాసు, మాజీ రాజంపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ యేద్దల విజరు సాగర్, నందలూరు సర్పంచ్ మోడపోతుల రాము మరియు కూటమి నాయకులు హాజరైనారు. పాటూరులో .. పాటూరు గ్రామ పంచాయతీ పరిధిలో నిర్మించిన భూదేవి శ్రీదేవి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం లో కళ్యాణ నిర్వహించించారు. ఈ కార్యక్రమంలో మండలం లోని భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున రావడం జరిగిందని ఆలయ ధర్మకర్త యాల్లమరాజు శ్రీనివాస రాజు తెలిపారు. కళ్యాణం అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం జారిందని అన్నారు.

# మదనపల్లె జిల్లాగా ప్రకటించడంతో ర్యాలీ,మానవహారం

### – పీఎం,సీఎం,డిప్యూటీ సీఎం,ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



**రామసముద్రం,మేజర్‌న్యూస్ :** మదనపల్లె జిల్లాగా ప్రకటించడంతో మండల కేంద్రమైన రామసముద్రంలో భారీఎత్తున ర్యాలీ నిర్వహిం చి,మానవహారం నిర్వహించారు.మదనపల్లెను జిల్లాగా ప్రకటించడంతో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్,టిడిపి ఉమ్మడి కూటమిపార్టీనాయకులు ఆధ్వర్యంలో రామసముద్రంలోని స్తానిక బి.ఆర్ అంబేద్కర్ కూడలిలో బారీ కేక్ కట్ చేసి,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,మధనపల్లె నియోజకవర్గం ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఫోటోలకు పాలాభిషేకం చేశారు.అంతకుముందు మండలంలోని టిడిపి ఉమ్మడి కూటమి నాయకులు,మహిళా సంఘాలు, జూనియర్ కళాశాల విద్యార్థులు,జెడ్పీ హైస్కూల్ విద్యార్థులతో మధనపల్లెను జిల్లాగా సాదించాం, ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు ధన్యవాదాలు అంటూ ప్లే కార్డులతో నినాదాలు చేస్తూ ఎగువ పెట్రోల్ బంక్ నుండి,దిగువ పెట్రోల్ బంక్ వరకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో టిడిపి అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్, టిడిపిసీనియర్‌నాయకులు మాట్లాడుతూ మధనపల్లె జిల్లాగా అన్ని అర్హతలు ఉన్న గత ప్రభుత్వం జిల్లా చేయలేక పోవడానికి ఎన్నో రాజకీయ కుట్రలు ఉన్నాయని,అవన్నీ ఇప్పుడు మనకు అవసరం లేదని,ఎన్నికలముందుమన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మధనపల్లెను జిల్లాగా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం మాట నిలబెట్టుకోవడం, జిల్లా సాధన కోసం మన ఎమ్మెల్యే షాజహాన్ బాషా అసెంబ్లీలో తమ గళాన్ని పలుసార్లు,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మధనపల్లె జిల్లాగా ఏర్పాటు చేస్తామని గుర్తు చేయడం జరిగిందని తెలిపారు.ఏది ఏమైనా అందరి సమిష్టి కృషి వల్లనే మనకు జిల్లా సాధ్యమయిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షుడు కృష్ణంరాజు,మాజీ జెడ్పీటీసీ శివశంకర్,సీనియర్ నాయకులు రాజేష్ స్వామి, తిప్పన్న, శివారెడ్డి, గౌనివారి శ్రీనివాస్ రెడ్డి,సర్పంచ్ ఇంజిం వెంకటరమణ,హెూటల్ నారాయణ, రూపేష్ రెడ్డి,డాక్టర్ శివకుమార్ రెడ్డి,చెంగారెడ్డి, బండ్లోల్ల జనార్ధన్,గణేష్,మాల మహానాడు అధ్యక్షులు కృష్ణప్ప,ఆదర్శ పాఠశాల ఛైర్మెన్ బాలాజీ,పెద్దిరెడ్డి,మాజీ సర్పంచ్లు రమణ, వెంకటప్ప,వెంకటరమణ,బిజెపి కృష్ణమూర్తి, శ్రీనివాసులు,చలపతి,మహేష్ రెడ్డి,జావీద్,రమేష్ రెడ్డి,శ్రీనివాసులు నాయుడు,శ్రీకాంత్,టేకుపల్లి రాంమూర్తి,రంగాని వెంకటేష్,పూలకుంట్లపల్లి నాగరాజ,చమ్మ్లు తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గౌనివారి ఆధ్వర్యంలో ఘనంగా స్వామివారి కళ్యానోత్సవం



**రామసముద్రం,మేజర్ న్యూస్ :** రామసముద్రం మండల కేంద్రంలో శ్రీకృష్ణ దేవరాయులు కాలంలో నిర్మించిన అతిపురాతన శ్రీలక్ష్మిజనార్ధన స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా మంగళవారం గౌనివారి,రెడ్డివారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో శ్రీలక్ష్మి జనార్ధన స్వామి వారికి కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు.ఆలయ అర్చకులు కులశేఖర్ బట్టర్,పార్ధసారధి బట్టర్ వేదమంత్రోచ్చారణల నడుమ కళ్యాణం నిర్వహించడం జరిగింది.స్వామివారి కల్యాణ వేడుకల్లో పాల్గొన్నా సోమశేఖర్ గౌడ్,కృష్ణమూర్తి,భాస్కర్ గౌడ్,విజయ్ కుమార్ గౌడ్,ఆర్.వి శ్రీనివాస్ గౌడ్,మంజునాథ్ గౌడ్,రెడ్డి వారి ప్రదీప్,యశస్వి,తేజస్వి,రెడ్డివారి నీరవ్ తదితరులు స్వామి వారి కళ్యాణవేడుకల్లో పాల్గొన్నారు.

# ఏకశిల నగరం ఒంటిమిట్ట రామాలయంలో ముక్కోటికి పోటెత్తిన భక్తులు

**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్ :** భారతదేశంలోనే రెండవ అయోధ్యగా పేరుగాంచిన ఏకశిలా నగరం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయంలో మంగళవారం నాడు ముక్కోటి ఏకాదశి సందర్భంగా వేలాది సంఖ్యలో భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా ఉత్తర ద్వారం గుండా భక్తులకు ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి అభయమిచ్చారు వైకుంఠ ఏకాదశి కావడంతో టీటీడీ ఆధ్వర్యంలో ఇంచార్జ్ డిప్యూటీ ఈవో ప్రశాంతి, ఆలయ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ వేడుకలను వైభవంగా నిర్వహించారు. టీటీడీ వారు ఏర్పాటుచేసిన ప్రత్యేక క్యూ లైన్ లలో భక్తులు వేల సంఖ్యలో బారులు తీరారు మంగళవారం తెల్లవారుజామున ఒకటి 35 నుండి ఒంటిమిట్ట రామాలయానికి భక్తులు పోటెత్తారు. భక్తుల భద్రతకై పోలీస్ శాఖ వారు వందమంది సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు ఇబ్బందులు జరగకుండా విజయవంతంగా పూర్తి చేశారు. రామాలయానికి విచ్చేసే భక్తుల కోసం టీటీడీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున అన్న ప్రసాదం ఏర్పాటు చేసి అపరిమిత భక్తులు వచ్చిన ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందరికీ అన్న ప్రసాదాలు అందేలా చర్యలు తీసుకున్నారు. ముక్కోటి ఏకాదశి పరిష్కరించుకుని పలువురు ప్రముఖులు కోదండ రామయ్యను దర్శించుకున్నారు. అందులో తెలంగాణ హైకోర్టు జడ్జి దువ్వాడ శ్రీదేవి. కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్. కర్నూలు జిల్లా న్యాయమూర్తి కబర్ది, జనసేనరాజంపేట పార్లమెంటరీ సమన్వయకర్త అతిగారి కృష్ణ స్వామివారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా వారికి ఆలయ లాంచనాలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# అన్నమయ్య చరిత్రకు మదనపల్లెకు ఏమైనా సంబంధం ఉందా..?

– మదనపల్లి పేరుతోనే మదనపల్లి జిల్లాను కొనసాగించాలి – సిపిఐ,కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో నిరసన




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్** : మదనపల్లె ప్రజల ఆకాంక్ష మదనపల్లి జిల్లా అని,మదనపల్లి పేరునే జిల్లాగా ప్రకటించాలని సిపిఐ,కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో మదనపల్లి కార్యాలయం ముందు నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా సిపిఐ నాయకులు కృష్ణప్ప,సాంబశివ,మురళి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో మదనపల్లెని జిల్లాగా ప్రకటిస్తామని హామీ ఇచ్చినప్పటికీ,నేడు మదనపల్లి ప్రాంతానికి ఎలాంటి సంబంధం లేని అన్నమయ్య పేరును మదనపల్లెకు పెట్టడం సమంజసం కాదని,మదనపల్లికి చాలా ఘనమైన చరిత్ర ఉందని,ఈ ప్రాంతంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తత్వవేత్త జిడ్డు కృష్ణమూర్తి పుట్టిన ప్రాంతం,అనిబిసెంట్ హెూంరూల్ ఉద్యమం బిటి కళాశాల వేదికగా ప్రారంభమయిందని,బీటీ కళాశాల వేదికగా విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ జాతీయ గీతాన్ని ఆంగ్లంలోకి అనువాదం చేశారని,ఆసియాలోనే అతిపెద్ద టమోటా మార్కెట్ ఈ ప్రాంతంలో ఉందని, ఆరోగ్యవరం మెడికల్ సెంటర్ టిబికి ప్రఖ్యాతిగాంచిన కేంద్రమని,మదనపల్లి ఆంధ్ర ఊటీగా పేరుగాంచిందని,ఇలాంటి గొప్ప విశిష్టత కలిగిన ప్రాంతానికి ఏమాత్రం సంబంధంలేని అన్నమయ్య పేరును పెట్టడం సమంజసం కాదన్నారు.కూటమి ప్రభుత్వంలో ఉన్న కొంతమంది నాయకుల రాజకీయ ప్రయోజనాల కోసమే మదనపల్లి జిల్లా కేంద్రంగా,జిల్లా పేరు మాత్రం అన్నమయ్య జిల్లాగానే కొనసాగిస్తున్నారన్నారు.ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టడానికి ఒక ప్రాంత చరిత్రను మరొక ప్రాంతానికి ఆపాదించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.అన్నమయ్య చరిత్రపైన కూటమి ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే అన్నమయ్య జిల్లా రాజంపేట కేంద్రంగా కొనసాగించి,మదనపల్లి జిల్లాను వెరుచేయాలే తప్పా మదనపల్లికి అన్నమయ్య జిల్లాగా పేరు పెట్టడం సరికాద న్నారు.ఇప్పటికైనా మదనపల్లి ప్రజల ఆకాంక్షను గుర్తించి మదన పల్లి పేరును జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ,కాంగ్రెస్ నాయకులు రెడ్డి శేఖర్,గంగాధర్, బాలు,ఎస్.కే.బాషా,శరత్ కుమార్ రెడ్డి, మహబూబ్ పీర్,ఆప్ పార్టీ నాయకులు సయ్యద్ రహీం తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధల నడుమ ముక్కోటి ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం

– స్వామివారి దర్శనానికి తరలివచ్చిన భక్తులు



**రామసముద్రం,మేజర్ న్యూస్** : ముక్కోటి ఏకా దశినిపురస్కరించుకొని బుధవారం రామసముద్రం మండలంలోని వైష్ణవ ఆలయాలు భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. రామసముద్రంలోని శ్రీ లక్ష్మీ జనార్ధన స్వామి ఆలయం,చెంబకూరులోని గట్టు వేంకటేశ్వర స్వామి ఆలయం,బ్రాహ్మణ వీధిలోని రాములవారి ఆలయం,మినికిలోని కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం,కెసి పల్లెలోని భూదేవి శ్రీదేవి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయం అలాగే మండలంలో ఉన్న పలు వైష్ణవ ఆలయాల్లో భక్తులతో ఆలయాలు కిటకిటలా డాయి.ఆలయాలకు వచ్చే భక్తులకు ఆలయ అర్చకులు,ఆలయాల కమిటీ ఆధ్వర్యంలో ఉత్తర ద్వారం దర్శనం చేసుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రామస్వామి,శంకర శాస్త్రి,కులశేఖర బట్టర్ వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామి వారిని,అమ్మ వార్లని ఉత్తర ద్వారం ద్వారా దర్శనం ఎందుకు చేసుకోవాలని క్షుణ్ణంగా వివరించారు. సౌరమానం ప్రకారం సూర్యుడు ధనస్సు రాశిలోకి ప్రవేశించడమే ధనుర్మాసం అన్నారు.ధను ర్మాసం లో వచ్చే శుక్లపక్ష ఏకాదశి నాడు ముక్కోటి ఏకాదశి అనగా ధనుర్మాసం ప్రవేశించాక వచ్చే శు ద్ధ ఏకాదశి అని చెప్పారు.వైకుంట ఏకాదశి పర్వదినం అనగా పవిత్రమైన రోజు.ఆరోజుని భగ వంతునిఆరాధనకే వినియోగించాలి. భక్తులందరూ భగవంతునిచేరేపవిత్రమైన రోజు వైకుంఠ ఏకాదశి అన్నారు.మూడుకోట్లమంది దేవతలు స్వామివారిని కొలుచుకునేందుకు వైకుంఠానికి వచ్చిన రోజు అందుకే ముక్కోటి ఏకాదశి అర్థం అని భక్తులకు వైకుంఠ ఏకాదశి విశిష్టత భక్తులకు వివరించారు.

# తెలుగుదేశం పార్టీలోకి చేరేందుకు సిద్ధమైన వైసీపీ నేతలు

– వ్యతిరేకిస్తున్న స్థానిక టిడిపి నాయకులు




**రామసముద్రం,మేజర్ న్యూస్ :** రామసముద్రం మండలం,మూగవాడి పంచాయతీ,ఎర్రపల్లి గ్రామానికి చెందిన కొందరు వైసిపి నేతలు బుదవారం టిడిపిలో చేరనున్నట్లు సమాచారం తెలిసిన టిడిపి నేతలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు సమాచారం.గత సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి ఓటమికి అన్నివిధాలా పనిచేసిన వ్యక్తులను ఇప్పుడు టిడిపిలో చేర్చుకోవాలనుకోవడం ఎంత వరకు సమంజసమో ముఖ్య నేతలు ఆలోచించు కోవాలని స్థానిక టిడిపి నేతలు అంటున్నారు. ఎన్నికల సమయంలో భూతులలో టీడీపి ఎజెంట్లను నియమించకుండా టీడీపి నాయకులను బెదిరించిన వైసిపి నేతలను ఇప్పుడు టిడిపిలో చేర్చుకుంటే తమ పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పుడు టిడిపిలో చేరాలని భావిస్తున్న వైసిపి నేతలకు,ఇదే గ్రామానికి చెందిన టిడిపి నేతలకు గత కొన్ని రోజులుగా భూ తగాదాలు ఉన్నా యని,ఇరువురు పోలీసులకు ఫిర్యాదులు చేసుకున్నా రని,భూములు కాపాడు కోవాలన్న దురుద్దేశంతోనే టిడిపిలో చేరాలని భావిస్తున్నట్లు టిడిపి నేతలు ఆరోపిస్తున్నారు.తమ స్వార్థం కోసం పార్టీలు మారే వారివల్ల ఎవ్వరికీ ప్రయోజనం ఉం డదనివారుఅంటున్నారు. అలనాటి అవకాశవాదు లనుపార్టీలో చేర్చు కోరాదని వారు కోరుతున్నారు. ఒకవేళ వారిని పార్టీలో చేర్చుకుంటే గ్రామంలోనీ టీడీపికి చెందిన కొన్ని కుటుంబాలు పార్టీ అధిష్టానందృష్టికి తీసుకువెళతామని అంటున్నారు.